




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం, మార్చి 12, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 10 | వెల 4/-


మా ప్రభుత్వాన్ని కూల్చేందుకు

## బీఆర్ఎస్, బీజేపీ కుట్రలు


- నేను గేట్లు తెరిస్తే.. బీఆర్ఎస్ ఉండదు
- మామాఅల్లుడు, తండ్రీకొడుకులే మిగులుతారు
- మణుగూరు ప్రజాదీవెన సభలో సీఎం
- ఈ తీరును ఆ పార్టీ ఎమ్మెల్యేలే ఈసడించుకున్నారు
- మీ పిల్లి శాపాలకు ప్రభుత్వం కూలిపోదు
- 6 గ్యారంటీల్లో ఇప్పుడు ఐదో హామీ అమలు

బీఆర్ఎస్, బీజేపీ కలసి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని కూలదోయాలని కుట్ర చేస్తున్నాయని.. ఆ కుటిల ప్రయత్నాలను తెలుసుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమకు టచ్‌లోకి వస్తున్నారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తాను ఒక్కసారి గేట్లు ఎత్తానంటే బీఆర్ఎస్‌లో తండ్రీకొడుకులు, మామా అల్లుడు తప్ప ఎవరూ మిగలరని వ్యాఖ్యానించారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో కాంగ్రెస్ నిర్వహించిన ప్రజాదీవెన బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. మహబూబాబాద్ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను గెలిపించాలని కోరారు. సభలో రేవంత్ ప్రసంగం ఆయన మాటల్లోనే..

2లో

## 16, 18, 19 తేదీల్లో మోదీ ఎన్నికల ప్రచారం!

### జగిత్యాల, నాగర్‌కర్నూల్, మల్కాజిగిరిలో బహిరంగ సభలు



హైదరాబాద్: ఈ నెల 16, 18, 19 తేదీల్లో ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రంలోని వివిధ చోట్ల ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నట్టు బీజేపీ వర్గాల సమాచారం. ఈ నెల 15 నుంచి 19 దాకా దక్షిణాది రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు మోదీ సమయం కేటాయించినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఈ మూడు తేదీల్లో మూడుచోట్ల పార్టీపరంగా ఏర్పాటు చేయనున్న బహిరంగసభల్లో ఆయన ప్రసంగిస్తారని పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. మోదీ పర్యటన సందర్భంగా జగిత్యాల, నాగర్‌కర్నూల్, మల్కాజిగిరిలలో సభల నిర్వహణకు రాష్ట్ర పార్టీ సన్నాహాలు ప్రారంభి స్తున్నట్టు పార్టీ నాయకులు తెలిపారు. రాష్ట్రంలో ప్రధాని మోదీ మూడు రోజుల పర్యటనకు సంబం ధించిన వివరాలను సోమవారం పార్టీ కార్యాల యంలో పార్టీ నేతలు చింతల రామచంద్రారెడ్డి, డా.ఎస్.ప్రకాశ్‌రెడ్డి తెలియజేశారు. ఒక్కో చోట నిర్వహించే బహిరంగసభలో రెండు, మూడు లోక్‌సభ నియోజకవర్గాలు కవర్ అయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. జగిత్యాల సభలో నిజామా బాద్, కరీంనగర్, పెద్దపల్లి లోక్‌సభ స్థానాలు, నాగర్‌కర్నూల్ బహిరంగసభలో నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నల్లగొండ, మల్కాజిగిరి సభలో భువనగిరి, మల్కాజిగిరి, సికింద్రాబాద్ నియోజకవర్గాలు కవరయ్యేలా కార్యక్రమాన్ని పార్టీ నాయకులు సిద్ధం చేస్తున్నట్టు సమాచారం.

## బీసీ కులగణన వెంటనే చేపట్టాలి

ఎమ్మెల్సీ కవిత



2లో

## 26 రోజులు ఏం చేశారు..?

- ఎస్ బీఐని సూటిగా ప్రశ్నించిన సుప్రీంకోర్టు
- రేపటిలోగా ఎలక్టోరల్ బాండ్ల వివరాలు వెల్లడించాలన్న సుప్రీం
- గడువు పెంచాలన్న విజ్ఞప్తిని తిరస్కరించిన అత్యున్నత న్యాయస్థానం
- ఈ నెల 15 సాయంత్రంలోగా వెబ్ సైట్ లో పెట్టాలంటూ ఈసీకి ఆదేశం



2లో



2లో

## ఎన్నికల కమిషనర్ రాజీనామాకు కారణమేంటో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చెప్పాలి: ఒవైసీ

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై క్రిమినల్ కేసు



2లో

- పోలీసులపై అనుచిత వ్యాఖ్యలే కారణం
- కరీంనగర్‌లో ఈ నెల 7న కేటీఆర్, కౌశిక్ రెడ్డి సమావేశం
- తాము తిరిగి అధికారంలోకి వస్తే.. పోలీసులకు వడ్డీ సహా చెల్లిస్తామని హెచ్చరిక
- కౌశిక్ రెడ్డిపై ఆశిష్ గౌడ్ అనే వ్యక్తి కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

## చంద్రబాబుతో ముగిసిన బీజేపీ పెద్దల సమావేశం



2లో

# డాక్టర్ నారాయణ మృతి... విషాదంలో నారాయణపురం

- నారాయణపురంలో మొదటి అల్లోపతి వైద్యులు నారాయణ
- గ్రామంలో ఇంటికి ఇంటికి తిరిగి వైద్యం అందించిన సేవకుడు డాక్టర్ సాబ్



( యాదాద్రి - వార్త మిర్రర్ ప్రతినిధి)

ఊరందరి చేత డాక్టర్ సాబ్.. అని పిలిపించుకున్న శికిల మెట్ల నారాయణ ఇక లేరు. గత కొన్ని రోజులుగా కామినేని ఆసుపత్రిలో అనారోగ్యం చికిత్స పొందుతూ, సోమవారం ఉదయం పరమపదించారు. నారాయణపురం లోని ప్రతి ఇంటికి డాక్టర్ నారాయణ వైద్య సేవలను అందించి వారికి తలలో నాలుకగా వ్యవహరించాడు. సైకిల్ వేసుకొని చేతిలో ఇంజక్షన్ మందుల డబ్బా పట్టుకొని, ఎవరు పిలిచిన వారి ఇంటికి వెళ్లి వైద్యం అందించిన గొప్ప ప్రజా సేవకుడు నారాయణ. నారాయణ గ్రామానికి చేసిన సేవలు ఇప్పటి తరం వారికి తెలియక పోయినా, పాతతరం వారందరికీ సుపరిచితమే.

సంస్థాన్ నారాయణపురం గ్రామంలో వైద్యుడిగా 1968 లో వైద్య సేవలు ప్రారంభించి ఇంటింటికి వెళ్లి వైద్యం అందించారు. మంచి హస్తవాసి ఉన్న వైద్యుడిగా పేరం దిన డాక్టర్ సికీలమెట్ల నారాయణ, వైద్యంతోపాటు రాజకీయాల పట్ల ఆసక్తితో... రాజకీయాల్లోను చురుగ్గా పాల్గొన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ ) సానుభూతి పరుడిగా, సంస్థాన్ నారాయణపురం రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. గ్రామ పంచాయితీ పై ఎర్రజెండా ఎగరవేయడంలో నారాయణది కూడా కీలక పాత్రేనని ఆయన సహచరులు చెబుతుంటారు. సినీ హీరోగా నందమూరి తారక రామారావు ( ఎన్టీఆర్) ను ఎంతో అభిమానించే డాక్టర్ నారాయణ, ఆయన తెలుగు దేశం పార్టీ స్థాపించిన సమయంలో, ఆ పార్టీకి ఆకర్షితులై టీడీపీ లో చేరారు. టీడీపీ లో క్రియాశీలక నాయకునిగా వ్యవహరిస్తూ, అనేక కార్యక్రమాలు నిర్వహించి నారాయణపురం మండలం తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా పనిచేశారు. నారాయణపురం ఎంపీటీసీ( 1) నుంచి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేశారు స్వల్ప తేడాతో ఓటమి చెందారు. గ్రామ యువకుల పైన అనేక కేసులు వేస్తే రాష్ట్ర నాయకులతో మాట్లాడి కేసులు కొట్టి వేసే విధంగా ఎంతో మందికి సహాయ సహకారాలు అందించారు. ఎన్నో సంవత్సరాలుగా ఉచిత వైద్య సేవకు అలవాటుపడ్డ డాక్టర్ నారాయణ పిల్లలకు ఉన్నత విద్య అందించాలనే లక్ష్యంతో రాజకీయాలు పక్కనపెట్టి దుబాయ్ కి వెళ్లి కొన్ని సంవత్సరాల తర్వాత తిరిగి వచ్చి వైద్యం ప్రారంభించారు. అప్పుడు డాక్టర్ నారాయణ కాస్తా దుబాయ్ నారాయణ గా పేరుగాంచారు. షుగర్ వ్యాధి వల్ల వైద్యం వికటించి తన రెండు కళ్ళను కోల్పోయిన నారాయణ అధైర్య పడకుండా మనోధైర్యంతో 15 సంవత్సరాలుగా యోగాసనాలు వేస్తూ ఇంటికి వచ్చిన వారి పిలుపును బట్టి అతని పేరు చెప్పేవారు. అందరి యోగ క్షేమాలు అడుగుతూ గడిపే వ్యక్తి డాక్టర్ నారాయణ కామినేని హాస్పిటల్ లో డయాలసిస్ వైద్యం సహకరించక హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందడం పట్ల గ్రామంలోని అనేక మంది ఆయనతో తమకు ఉన్న వ్యక్తిగత సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయనకు నివాళులు అర్పించారు.



## మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం గ్రామ మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి తండ్రి డాక్టర్ నారాయణ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కర్నే ప్రభాకర్ హుటాహుటిన నారాయణపురం చేరుకొని డాక్టర్ నారాయణ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు సికిల మెట్ల శ్రీహరి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని నింపారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ మాట్లాడుతూ డాక్టర్ నారాయణ గ్రామంలోని ప్రతి ఇంటికి తన వైద్య సేవలను అందించారని తన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో రాచకొండ రవీంద్ర చారి, శ్రీరాములు నరసింహ కొండ గిరి గౌడ్ ,తెలంగాణ బిక్షం ,గుండమల్ల సతీష్, పాశం రాము, కల్లెట్ల నర్సింగ్ సాగర్ నల్లగొండ జిల్లా వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలే భాస్కర్ ,వీడం సాయి కిషోర్ ,డాక్టర్ లింగస్వామి, రమేష్ చారి ,తదితరులు పాల్గొన్నారు



## నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరైన బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు- సుర్వి రాజు గౌడ్

సంస్థాన్ నారాయణపూర్ మార్చి 11 ( వార్త మిర్రర్ ) : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలం కేంద్రంలో బీజేపీ జిల్లా నాయకుడు,, జై హింద్ గార్డెన్స్ & ఫంక్షన్ హాల్ అధినేత మొగుదాల వెంకటేష్ గౌడ్ కూతురి నిశ్చితార్థ వేడుకకు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి మండల అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు వంగరి రఘు ,వీరమల్ల జంగయ్య గౌడ్ , సోషల్ మీడియా మండల కన్వీనర్ రాపర్తి ప్రదీప్ గౌడ్, బిజెపి మండల నాయకుడు, శేరిగూడెం గ్రామ బూత్ అధ్యక్షుడు సంపతి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ మార్చి 11 వార్త మిర్రర్ : శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి అనుగ్రహంతో, ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనతో ఉండాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు.. సోమవారం నాడు దేవరకొండ మండలం కమలాపురం గ్రామంలో కొలువుతీరిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం స్వామివార్ల అగ్నిగుండాలు, రథోత్సవం కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆయన మాట్లాడుతూ ఎంతో గొప్ప చరిత్ర కలిగిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయాన్ని భక్తులు భక్తి భావంతో దర్శించుకున్నారని వారు అన్నారు. ప్రజలు ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆయన కోరారు. వారితోపాటు ఎంపీపీ జాను యదవ్,దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, పిఎసిఎస్ చైర్మన్లు జాల నర్సింహారెడ్డి,డాక్టర్ వేణుధర్ రెడ్డి, పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్,మాజీ చైర్మన్ దేవేందర్,వెంకటేశ్వర రావు, బిక్కు నాయక్,పాపా నాయక్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్,నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, స్థానిక ఎంపీటీసీ జీవన్ రెడ్డి.మాజీ సర్పంచ్ నార్య, కమలాపూర్ మాజీ సర్పంచ్ రేపానిద్దయ్య, నాయక్,లక్పతి,వెంకటయ్య,భరత్,పాండు, దుబ్బచరణ్,సాగర్,రాజు తదితరులు పాల్గొన్నారు.







## శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ట్రస్ట్ ధర్మకర్త మండలి డైరెక్టర్ గా బద్దం ధనుంజయ్ గౌడ్

### ఆలయ చైర్మన్ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం ఆధ్వర్యంలో ఏకగ్రీవ ఎన్నిక

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : నాగోల్ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ట్రస్ట్ ధర్మకర్త మండలి చైర్మన్ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ట్రస్ట్ ధర్మకర్త మండలి డైరెక్టర్ గా తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి ధర్మకర్తగా తన సేవలను వినియోగించుకోవాలని దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తూ ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్న బద్దం ధనుంజయ్ గౌడ్ ని ట్రస్ట్ ధర్మకర్త మండలి డైరెక్టర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ సభ్యులు పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

## బీసీ కులగణన వెంటనే చేపట్టాలి: ఎమ్మెల్సీ కవిత



నల్గొండ: అసెంబ్లీలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. పూలే జయంతికి మరో నెల రోజులు మాత్రమే సమయం ఉందన్నారు. భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ హక్కుల సాధనకై రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత పాల్గొని మాట్లాడారు. 'ప్రభుత్వం నుంచి అసెంబ్లీలో విగ్రహ ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన ఇవ్వాలి. 1931లో చివరిసారిగా కుల గణన చేశారు. బీసీ కులగణన వెంటనే చేపట్టాలి. మండల్ కమీషన్‌కు వ్యతిరేకంగా ఆనాడు రాజీవ్‌గాంధీ మాట్లాడారు. 1996లో రూ.4500 కోట్లతో కులగణన చేసి కనీసం వాటిని బయట కూడా రానివ్వలేదు కాంగ్రెస్. ఎంతమంది బీసీ జడ్జీలు ఉన్నారని రాహుల్ గాంధీ అంటున్నారు. 75 ఏళ్లు పాలించింది మీరు కాదా రాహుల్. ...పార్లమెంట్‌లో పూలే విగ్రహం ఉన్నంక అసెంబ్లీలో ఉంటే తప్పేంటి. ఏపీలో కులగణనపై ఓ ప్రణాళిక ప్రకారం చట్టం చేసి ముందుకు పోతున్నారు. కులగణన చేసి రిజర్వేషన్ల కోటా తేలాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి. బీసీ సబ్ ప్లాన్ తీసుకొచ్చి 20 వేల కోట్ల నిధులిస్తామన్నారు. బడ్జెట్‌లో ఎనిమిది వేల కోట్లే ఇచ్చారు. తెలంగాణలో ఎంబీసీ మినిస్ట్రీ ఏర్పాటు చేస్తామని రేవంత్ హామీ ఇచ్చారు ఏమైందో చెప్పాలి' అని ఎమ్మెల్సీ కవిత అన్నారు.

## ఎన్నికల కమిషనర్ రాజీనామాకు కారణమేంటో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చెప్పాలి: ఒవైసీ

కేంద్ర ఎన్నికల కమిషనర్ పదవికి అరుణ్ గోయల్ రాజీనామా చేయడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. బీజేపీ ఒత్తిడి కారణంగానే ఆయన రాజీనామా చేశారని విపక్ష పార్టీల నేతలు విమర్శిస్తున్నారు. ఈ అంశంపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ... రాజీనామాకు గల కారణమేంటో గోయల్ పేర్కొనలేదని... అరుణ్ గోయల్ రాజీనామాకు కారణమేంటో కేంద్రంలోని మోదీ ప్రభుత్వమే చెప్పాలని డిమాండ్ చేశారు. లోక్ సభ ఎన్నికలు జరగడానికి కొన్ని రోజుల ముందు ఈ పరిణామం చోటు చేసుకోవడం తనను షాక్ కు గురి చేసిందని చెప్పారు. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించి పార్లమెంటులో బిల్లు తీసుకొచ్చినప్పుడు కూడా సుప్రీంకోర్టు ఆదేశాలను విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై క్రిమినల్ కేసు

**పోలీసులపై అనుచిత వ్యాఖ్యలే కారణం**

**కరీంనగర్‌లో ఈ నెల 7న కేటీఆర్, కౌశిక్ రెడ్డి సమావేశం**

**తాము తిరిగి అధికారంలోకి వస్తే..**

**పోలీసులకు వడ్డీ సహా చెల్లిస్తామని హెచ్చరిక**

**కౌశిక్ రెడ్డిపై ఆశిష్ గౌడ్ అనే వ్యక్తి కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు**



హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదయింది. పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదు చేయడంతో కరీంనగర్‌లో ఆయనపై కేసు నమోదయింది. ఈ నెల 7వ తేదీన కరీంనగర్‌లో కార్యకర్తలు, ముఖ్యనేతలతో కేటీఆర్, కౌశిక్ రెడ్డిలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. తాము మళ్లీ తిరిగి అధికారంలోకి వస్తామని అప్పుడు పోలీసులకు వడ్డీ సహా చెల్లిస్తామని హెచ్చరించారు. ఇలా పోలీసులపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పట్టణానికి చెందిన ఆశిష్ గౌడ్ అనే వ్యక్తి కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులను కించపరిచేలా కౌశిక్ రెడ్డి మాట్లాడారని తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. వెంటనే ఆయనపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశాడు. ఆశిష్ గౌడ్ ఫిర్యాదు మేరకు కరీంనగర్ పోలీసులు కౌశిక్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు.

# చంద్రబాబుతో ముగిసిన బీజేపీ పెద్దల సమావేశం

ఏపీలో పొత్తు నేపథ్యంలో బీజేపీ అగ్రనేతలు గజేంద్ర సింగ్ షెకావత్, బైజయంత్ పండా నేడు ఉండవల్లిలో టీడీపీ అధినేత చంద్రబాబు నివాసానికి వచ్చారు. ఈ మధ్యాహ్నం నుంచి సుదీర్ఘంగా సాగిన చర్చలు కొద్దిసేపటి కిందట ముగిశాయి. చంద్రబాబుతో కేంద్రమంత్రి షెకావత్, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు బైజయంత్ పండా సమావేశం దాదాపు 8 గంటల పాటు సాగింది. ఈ సమావేశంలో జనసేనాని పవన్ కల్యాణ్ కూడా పాల్గొన్న సంగతి తెలిసిందే. చర్చలు ముగించుకుని షెకావత్, పండా వెళ్లిపోయినప్పటికీ... పవన్ కల్యాణ్ ఇంకా చంద్రబాబు నివాసంలోనే ఉన్నారు. ప్రస్తుతం చంద్రబాబు, పవన్ కల్యాణ్ మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. సీట్ల సర్దుబాటు, అభ్యర్థుల జాబితాల విడుదల, రాజకీయ వ్యూహం, చిలకలూరిపేట సభ నిర్వహణపై వీరిద్దరూ సమాలోచనలు చేస్తున్నారు. ఏపీలో టీడీపీ-జనసేన మధ్య గతేడాదే పొత్తు కుదరగా, కొన్ని రోజుల కిందటే బీజేపీతో పొత్తు ఖరారైంది. ఈ నేపథ్యంలో మూడు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు అత్యంత ప్రాధాన్య అంశంగా మారింది. బీజేపీ-జనసేనకు 30 అసెంబ్లీ స్థానాలు, 8 ఎంపీ స్థానాలు ఇచ్చేందుకు టీడీపీ అంగీకరించినట్టు గత కొన్నిరోజులుగా ప్రచారంలో ఉంది. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. రేపట్లోగా సీట్ల సర్దుబాటు ఓ కొలిక్కి వస్తుందని భావిస్తున్నారు.



## ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షునికి సన్మానం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, మార్చి 11.కోరుట్ల పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ కరస్పాండెంట్ తుమ్మనాపెల్లి సత్యనారాయణ ట్రస్మా రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు స్థానిక అక్షర హై స్కూల్లో కోరుట్ల ట్రస్మా సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతకముందు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గా జగిత్యాల జిల్లా ట్రాస్మా కోశాధికారిగా పట్టణ ట్రస్మా అధ్యక్షునిగా పని చేశానని ఈ అనుభవంతో రాష్ట్ర ట్రస్మా ఉపాధ్యక్షునిగా ఎన్నుకోవడం సంతోష దాయాకమని దీనికి సహకరించిన నా తోటి కరస్పాండెంట్ మిత్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. పదవులు శాశ్వతం కాదని కానీ వచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలని నాకు ఇచ్చిన ఈ భాద్యత ను సక్రమంగా నిర్వర్తించి రాష్ట్ర, జిల్లా మరియు పట్టణ స్థాయిలో ట్రస్మా సంఘ అభివృద్ధికి మరియు పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యలపై రాష్ట్ర స్థాయిలో గళం వినిపిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ట్రస్మా జిల్లా కార్యదర్శి బండి మహాదేవ్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు చౌకి రమేష్, కూడేల్ రాజేంద్ర ప్రసాద్, దీపక్, భారీ, శంకర్ శర్మ,వెంకట సిద్ధార్థ నాగభూషణం, దామోదర్ మరియు సుకుమారన్ పాల్గొన్నారు.



## కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పేట భాస్కర్ కు ఘన సన్మానం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, మార్చి 11. ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రిసెర్చ్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అవార్డ్ పొందిన సామాజిక ఉద్యమ నాయకుడు పేట భాస్కర్ ను కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందిస్తూ ఘనంగా సన్మానించారు.సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంతం రాజం ఆద్వర్యంలో మండల నాయకులతో కలిసి పేట భాస్కర్ నివాసంలో అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా కొంతం రాజం మాట్లాడుతూ పేట భాస్కర్ విద్యార్థి దశ నుండే బడుగు బలహీవర్గాల పక్షాన నిలబడడం అది ఇప్పటివరకు కొనసాగించడం భాస్కర్ చిత్తశుద్ధికి నిదర్శనమని కొనియాడారు. పలువురు నాయకులు మాట్లాడుతూ పేట భాస్కర్ గారికి ఈ అవార్డ్ రావడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ,మండల ప్రధాన కార్యదర్శి జనిల్, నియోజక యూత్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డీ, ఎస్ సి సెల్ , కిసాన్ సెల్ అధ్యక్షులు బోల్లే నర్సయ్య,మంథని గంగ నర్సయ్య. జక్కుల రాజన్నలో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా జాల వెంకటరెడ్డి

### నియామక పత్రాన్ని అందజేసిన మధుయాష్కి గౌడ్

ఎల్బీనగర్ ,11 మార్చిరంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎల్బీనగర్ ప్రెస్ కాలనీకి చెందిన జాల వెంకటరెడ్డి నియామకం చెందారు. నియామక పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాస్కి గౌడ్ చాలా వెంకట్ రెడ్డికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జాల వెంకటరెడ్డి మాట్లాడుతూ తనకు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పదవి రావడానికి సహకరించినపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాస్కి గౌడ్, ఎల్బీనగర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జెక్కిడి ప్రభాకర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన అభ్యర్థుల గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని వెంకట్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు అనేక సంక్షేమ పథకాలను పొందుతూ అభివృద్ధి పదంలో పయనిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అత్యధిక ఎంపీ అభ్యర్థులను గెలుచుకొని కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని వెంకట్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మన్సురాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుడ్డ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ జానయ్య గౌడ, చేన్న న్న గోని వెంకన్న గౌడ్ ,దుబ్బాక గోపాల్ రెడ్డి, ఎర్ర శేఖర్ గౌడ్, కడారి బాలకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత

### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో

సంస్థాన్ నారాయణపూర్, మార్చి 11 ( వార్త మిర్రర్):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల పుట్టపాక గ్రామానికి చెందిన అయితరాజు సాయిరాం కు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారం తో మంజూరు చేసిన 2లక్షలు ఎల్ఓసి కాపీని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గజం సత్యం చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేపా ప్రవీణ్ రెడ్డి, గంజి వెంకటేష్, గోవార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల లో బీఆర్ఎస్ కు షాక్

### కాంగ్రెస్ లో చేరిన మున్సిపల్ చైర్పర్సన్

### ఇద్దరు కౌన్సిలర్లు బారాస నేతలు

### కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి : మార్చి 11:జగిత్యాలలో బీఆర్ ఎస్ కు బారి షాక్ తగిలింది.జగిత్యాల మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఒక బిఆర్ఎస్ కౌన్సిలరు చదువుల తిరుపతమ్మ తో పాటు, ఒక ఇండిపెండెంట్ కౌన్సిలర్ వారణాసి మల్లవ్వ, పెద్దఎత్తున బారాస నాయకులు పార్టీని వీడిఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో సోమవారంకాంగ్రెస్ పార్టీ లో చేరారుఇటీవల జగిత్యాల పురపాలలికలో చైర్పర్సన్ఎన్నిక నిర్వహించగా భారాసకు చెందిన 12 మంది కౌన్సిలర్లు ప్రతిపక్షాల సహకారం అనుకూల కౌన్సిలర్లు మద్దతు తెలిపారుదీంతో పురపాలిక చేర్ పర్సన్ గాజ్యోతి ఎంపికయ్యారు దీంతో జ్యోతి తో పాటుబారాస నాయకులు యువ న్యాయవాది సిరిపురం మహేందర్ బోగోజి ముఖేష్ ఖన్నా, ఆడే పు సత్యం,సిరిపురం వెంకటయ్య, తిరుమలయ్య లు బారసాను ను వీడి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోగా జీవన్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారుఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ పార్టీకోసం అంకితభావంతో పనిచేయాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన మైనారిటీ తో పాటుఅన్నివర్గాల సంక్షేమా నికిపాటు పడుతుంద ్నారు ఈసందర్భంగా కాంగ్రెస్ లో చేరిన మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ మళ్ళీ మేము సొంతింటిలోకి వచ్చామని జీవన్ రెడ్డి నాయకత్వంలో పనిచేసే అవకాశం రావడం అదృష్టంగా భవిస్తున్నని తెలిపారు. మొదటగా20 ఏళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీలో పనిచేశామని అనుకోని పరిస్థితుల్లో బారసలో చేరి కౌన్సిలర్ గా గెలిచిన ఆపార్టీ ఎమ్మెల్యే విధానాలు నచ్చక సంతృప్తి గా లేనని స్పష్టం చేశారురాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ ఎంపీగా జీవన్ రెడ్డి ని గెలిపించికుందామని ,అందరూ కలిసి పనిచేస్తేనే సాధ్యమవుతు0దని పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసంలో జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్ 30 మంది యువత బి ఆర్ ఎస్ బీజేపీ పార్టీలో నుండి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారుకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్ మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం విజయలక్ష్మి శంకర్ గాజంగి నందయ్యఅనిత కౌన్సిలర్లు దుర్గయ్య నక్క జీవన్ ములస్థం లలిత నాయకులు మన్సూర్ గాజుల రాజేందర్ పుప్పాల అశోక్ చిట్ల అంజన్న అనుమల్ల చంద్రం గౌతం రెడ్డి రఘువీ ర్ గౌడ్ సామ్రాట్ బొల్లి శేఖర్ మున్నా పాల్గొన్నారు

## గృహజ్యోతి పథకం దరఖాస్తుల స్వీకరణ జాప్యాన్ని పరిశీలించిన

### బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు సుర్విరాజు గౌడ్



సంస్థాన్ నారాయణపూర్, మార్చి 11( వార్త మిర్రర్ ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఒకటైన గృహ జ్యోతి పథకం లో అర్హులైన పేదలందరికీ ఇవ్వకుండా నూటికి 25% శాతం మాత్రమే వెరిఫికేషన్ చేసి మిగతా లబ్ధిదారులందరికి కరెంటు బిల్లులు రావడం జరిగింది అదేమిటని ప్రజలు గ్రామ పంచాయతీ అధికారులను అడగగా వారు మీరు వెళ్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తులు ఇవ్వాలని చెప్పడంతో గత మూడు నాలుగు రోజులుగా ప్రజలు ఎంపీడీవో కార్యాలయం వద్ద దరఖాస్తులు చేత పట్టుకొని పడి గాపులు కాస్తున్నారనే విషయాన్ని తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ నాయకులు ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించి అసలు సమస్య ఏమిటి అని అధికారులను నిలదీయడంతో మాకు మండల వ్యాప్తంగా ఒకటే లాగిన్ ఇచ్చారని తద్వారా కేవలం రోజుకు 20 నుండి 30 అప్లికేషన్లను మాత్రమే స్వీకరిస్తున్నామని తెలిపారు. కానీ రోజుకు మూడు నాలుగు వందల మంది దరఖాస్తు దారులు వస్తూ ఉండడంతో ఇబ్బందులు పడుతున్నారని ఈ దరఖాస్తుల స్వీకరణను గ్రామపంచాయతీ సెక్రటరీలకు ఇవ్వాలని, లేనిచో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన చెపడతామని హెచ్చరించడంతో ఎంపీడీవో వెంటనే స్పందించి రేపటినుండి నాలుగు లాగిన్లతో నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం తో.. బీజేపీ నాయకులు ఎంపీడీఓ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ నాగరాజు కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు వంగరి రఘు, నందగిరి జగత్ కుమార్, బూత్ అధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి, ఏలే అశోక్,వంటల గణేష్, బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ రాపర్తి ప్రదీప్ గౌడ్, బీజేవైఎం నాయకులు ఉష్కాగుల గిరి, కోగూరి శ్రవణ్,గూడూరి మంజునాథ్ రెడ్డి, సుర్వి జంగయ్య,, రాపర్తి నవనీత్, మద్ది అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీపూర్ గ్రామంలో సిసి రోడ్డు శంకుస్థాపన

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 11 మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశానుసారం, బెజ్జంకి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో MGNREGS (మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 5 లక్షల నిధులతో సోమవారం రోజున సి సి రోడ్ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.ఆనంతరం గృహజ్యోతి పథకం జీరో బిల్ నీ ప్రవేశపెట్టడం జరిగింది.ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ కనగండ్ల కవిత తిరుపతి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ప్రదనా కార్యదర్శి చిలివేరి శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మహంకాళి ప్రవీణ్, గ్రామ శాఖ అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, ముక్కిస అనిల్ రెడ్డి,చిలివేరి రాజీ రెడ్డి, రాజిరెడ్డి, యాకూబ్ రెడ్డి,కొమ్ముల రవి, రత్నాకర్ రెడ్డి, కరివేద వెంకటరెడ్డి,రాజయ్యా,రెడ్డి. రాజిరెడ్డి, గ్రామ యూత్ అధ్యక్షులు హరీష్ ,మండల వివిధ అనుబంధ సంఘాలనాయ కులు,తాజా మాజి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## మండల ఇన్చార్జ్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

బచ్చన్నపేట వార్తమిర్రర్ మార్చి 11:- బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జిగా నియమితులైన నూకల బాల్రెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా నాయకులు శాలువాతో సన్మానించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మండలంలోని నాయకులను కార్యకర్తలను సమన్వయపరుస్తూ కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను పథకాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీకి అత్యధిక ఓట్లు పడేలా కృషి చేయాలని నాయకులు బాల్రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ ఓబిసి డిపార్ట్మెంట్ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్ ఓ బి సి మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింగరావు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య జంగిలి స్వామి నాయకులు పాల్గొన్నారు.




## ఎలక్టోరల్ బాండ్ల వివరాలు వెంటనే సుప్రీంకోర్టుకు ఇవ్వాలి

### సిపిఎం ఆధ్వర్యంలో ఎస్,బి,ఐ బ్యాంక్ ముందు ధర్నా

మిర్యాలగూడ, మార్చ్:-11( వార్త మిర్రర్) ఎలక్టోరల్(ఎన్నికల )బాండ్లను రద్దు చేస్తూ, వెంటనే ఎన్నికల బాండ్ల వివరాలు సుప్రీంకోర్టుకు సమర్పించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ లు డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎస్బిఐ బాండ్ల వివరాలను వెల్లడించకపోవడాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్ వద్ద ఉన్న ఎస్బిఐ బ్రాంచ్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్బీఐ ప్రజల బ్యాంకు గా కాకుండా బీజేపీ బ్యాంకు గా వ్యవహరిస్తుందని ఆరోపించారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలను సైతం ఎస్బిఐ బేఖాతరు చేయడం క్షమించ రాని నేరమని అన్నారు . బీజేపీ అన్ని వ్యవస్థలను తన గుప్పెట్లో పెట్టుకున్నట్లు ఎస్బిఐ నీ కూడా పెట్టుకున్నట్టు కనిపిస్తుందన్నారు. ఎన్నికల బాండ్లతో వేల కోట్లు వసూళ్లు చేసిన బీజేపీ తన బండారం బయట పడుతుందన్న భయంతోనే వివరాలు వెల్లడించ కుండా ఎస్.బి.ఐ .పై ఒత్తిడి చేస్తున్నట్టు అయన ఆరోపించారు .సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఎస్.బి.ఐ. వెంటనే ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల బాండ్లు తీసుకుని ఏకైక రాజకీయ పార్టీగా సీపీఎం ఉన్నదన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, నూకల జగదీష్ చంద్ర, పరశురాములు, తిరుపతి రామ్మూర్తి, రాగిరెడ్డి మంగారెడ్డి, వరలక్ష్మి, వినోద్ నాయక్, నాయకులు రొండి శ్రీనివాస్, దేశి రామ్ నాయక్, వెంకటరమణ రెడ్డి, పిల్లుట్ల సైదులు, పాపా నాయక్, దయానంద్, వెంకటేశ్వర్లు,ఊర్మిల, పులమ్మ, బిక్షం,రామారావు, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 11 ఎకరానికి 30 వేల నష్టపరిహారం ఇవ్వాలి తహసిల్దార్, కార్యాలయం వద్ద ధర్నా సందర్భంగా సిపిఎం డిమాండ్,వేసవి కాలం ఎక్కువఅవుతుండడంతో పంట పొలాలకు నిరంధక ఎండిపోయి నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని నష్టపరిహారం కింద వరి పంట ఎకరానికి 30 వేల రూపాయలు పరిహారాన్నిఅందించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య డిమాండ్,చేశారు.సోమవారం రోజున సిపిఎం జిల్లా వ్యాప్త పిలుపులో భాగంగా వలిగొండ తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ వేసవికాలం,ముదరడంతో రైతులు సాగు చేస్తున్న పంట పొలాలకు నీరు అందక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా ఇబ్బంది,పడుతున్నారని వరి పంట నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి 30 వేల రూపాయలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు స్థానిక ఎమ్మెల్యేలు అదేవిధంగా మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టపోయిన రైతులందరిని గుర్తించి వెంటనే వారిని ఆదుకోవాలన్నారు ప్రభుత్వం కరువు పై వెంటనే స్పందించాలని సహాయక చర్యలను చేపట్టాలని డిమాండ్ చేశారు మంచినీటి ఎద్దడినినివారించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలనిగ్రామపంచాయతీలకు ప్రత్యేక నిధులుకేటాయించాలని డిమాండ్ చేశారు, అదేవిధంగాపశువులకు గొర్రెలకు మేకలకు నీటి సౌకర్యంకల్పించేందుకు నీటి తొట్లను గ్రామాలలో ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,చీర్క శ్రీశైలం రెడ్డి,కల్కూరి రామచందర్,మండల కమిటీ సభ్యులు మొగిలిపాక గోపాల్, కందడి సత్తిరెడ్డి, గాజుల ఆంజనేయులు, వాకిటి వెంకటరెడ్డి,కొండే కిష్టయ్య నాయకులు రేపాక ముత్యాలు, రాధారపు మల్లేశం, పల్సం లింగం,చేగురి నర్సింహ,బంధారపు ధనంజయ,దండెం నర్సిరెడ్డి,ఐతరాజు శంకరయ్య,కొండే నర్సింహ,కట్ట లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధం సభలో ప్రజలు కార్యకర్తలు మద్దతుతో ప్రభుత్వ ఏర్పాటు చేసాం అన్నారు



విశాఖపట్నం వార్త మిర్రర్ మీకు మీ పిల్లలకు మంచి జరిగి ఉంటే నా వల్ల మీ భవిష్యత్తు బావుంటుంది అంటే నాకు ఓటు వెయ్యండి అని జగన్మోహన్ రెడ్డి అడుగుతున్నారు చంద్రబాబుల అబద్ధాలు మోసాలు చెయ్యలేదుమీకు ఇంకా ఏం కావాలో చెప్పండి చేస్తాను అని ప్రజలను అడుగు తున్నారుఅలాంటి ముఖ్యమంత్రిని ఇంతవరకు చూడలేదు 2024లో కూడా మళ్ళీ జగన్నే గెలిపించమని కోరుతున్నాం10రోజులుగా ఎం జరుగుతోందో చుస్తున్నాబిజెపితో పొత్తు కోసం చంద్రబాబు వెంపర్లాటమీరు ఎం కావాలంటే అదే ఇస్తాం అని బీజేపీకి దాసోహం అంటున్న చంద్రబాబుపొత్తుకు ముందు బీజేపీ ఉత్తరాది నాయకులు చంద్రబాబు గురుంచి మాట్లాడినవి, బీజేపీ వాళ్ళ గురుంచి చంద్రబాబు మాట్లాడినవి మీరు మర్చిపోయినా ప్రజలు మర్చిపోతారా చెప్పండి అధికారం కాదు ప్రజా సంక్షేమం ముఖ్యం అన్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి పొత్తుకు భయపడకుండా 175 కి 175 వస్తాయి అని ధీమాతో వెళ్తున్నాంప్రజల ఆదాయం పెరిగిందిరైతులకు పెట్టుబడులు పెరిగాయి ప్రజల దగ్గరకి సచివాలయం ద్వారా పాలనా వెళతోంది పిల్లల భవిష్యత్తుకి భరోసా ఈ ప్రభుత్వం ద్వారానే లభించింది

# దగాపడ్డ జర్నలిస్టుల పోరుబాట

విశాఖపట్నం వార్త మిర్రర్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై ఈ నెల14న రౌండ్ టేబుల్ సమావేశం ,16న ధర్నా జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి నామ మాత్రపు ధరకే ఇళ్ల స్థలాలుఎన్నికల లోపే కేటాయించాలని లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.సత్య నారాయణ , జాప్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె .యం .కీర్తనరావు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కె.చంద్రమోహన్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 14న ఉదయం 10 గంటలకు డాబా గార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని, 16 న ఉదయం 10 గంటలకు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో జర్నలిస్టుసంఘాలు, వామ పక్ష పార్టీలు, ప్రజాసంఘాల నేతలు పాల్గొంటున్నారని తెలిపారు. ఎన్నికల సమీపిస్తున్నా గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వానికి స్థలాల కేటాయింపులో చలనం లేదన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న జర్నలిస్టులకు ఒరిగిందేమీ లేదని రాజకీయ పార్టీలన్నీ వారి ప్రయోజనాల కోసం వాడుకంటున్నారని దుయ్య పట్టారు.స్థలాలతోపాటు,హరియానా, కేరళ, అస్సాం, బీహార్, గోవా, పాండిచ్చేరి, తమిళనాడు తదితర రాష్ట్రాల మాదిరిగానే జర్నలిస్టులకు నెలకు రూ. 10వేలు పెన్షన్, కోవిడ్ తో మరణించిన జర్నలిస్టుల తరపున వారి కుటుంబాలకు జీవో ప్రకారం రూ .5 లక్షల పరిహారం, జర్నలిస్టులపై దాడుల నివారణకు కమిటీలు పునరుద్ధరణ, ఉచితంగా వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ కార్డులు జారీ ,స్థానిక పత్రికలకు సహకారం తదితర సమస్యల సాధన కోసం ఈ ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. జాతీయ,రాష్ట్ర, స్థానిక జర్నలిస్టు సంఘాలన్నీ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నాయని తెలిపారు.

# ఏపీ నిరుద్యోగ ఓదార్పు యాత్ర



విశాఖపట్నం వార్త మిర్రర్ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ గారి మాజీ ఎంపీ విశాఖ పార్లమెంట్ వైసిపి ఇన్చార్జ్ బొత్స ఝాన్సీ లక్ష్మీ గారిని కూడా కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఆమె కృషి చేస్తామని హామీ ఇచ్చారు దృష్టికి అన్ని నిరుద్యోగ సమస్యలను వినతి పత్రం రూపంలో సమర్పించారు, ఆంధ్ర యూనివర్సిటీలో గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని పలువురు సిబ్బంది కోరారు, అన్ని హాస్టల్ డైలీ వేజ్ గా ఉన్న సిబ్బందిని 28 డేస్ గా పదోన్నతి కల్పించి ,ఉద్యోగ భద్రత కల్పిస్తామన్న హామీను అమలు చేయాలని , ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత్ కుమార్ ప్రాధేయపడ్డారు, మంత్రి బొత్స స్పందిస్తూ తప్పక నెరవేరుస్తామని భరోసా కల్పించారు.



## హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీని సద్వినియోగం చేసుకోండి గౌడ సంఘం అధ్యక్షులు ఉడుగు నాగరాజు

సంస్థాన్ నారాయణపురం. మార్చి.11( వార్త మిర్రర్)పోస్ట్ ఆఫీస్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలను సద్వినియోగం చేసుకోవాలని గౌడ సంఘం అధ్యక్షులు ఉడుగు నాగరాజు గౌడ్ అన్నారు....యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని గుడిమల్కాపురం గ్రామంలో ఉన్న గీత కార్మికులు, గౌడ సంఘ సభ్యులు 18 నుండి 65 సంవత్సరాల వయసు ఉన్న ప్రతి ఒక్క సభ్యులకు ఈ పాలసీలను తీసుకోవడం జరిగిందని తెలిపారు....గీత కార్మికులకు ప్రమాదవశాత్తు ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ఇలాంటి పాలసీల వల్ల 10,15 లక్షల రూపాయల ఉచిత ప్రమాద భీమా వరకు హెల్త్ ఇన్సూరెన్స్ ఉంటుందన్నారు.. ఈ కార్యక్రమంలో సూర్వి శంకర్, సిద్ధగోని శ్రీనివాస్,ఉడుగు నరసింహ, నాతి మల్లేష్, సత్తయ్య,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



## కలెక్టర్, ఆర్డిఓలకు వినతిపత్రం అందజేసిన తుర్కయంజాల్ గ్రామ యువకులు

అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్ :

తుర్కయంజాల్ లోని గ్రామ కంఠం పరుధిలోని దుబ్బకుంటకు ఉన్న ఆనకట్టను చదును చేసి కబ్జా చేస్తున్నారని తుర్కయంజాల్ గ్రామ వాసులు పేర్కొన్నారు. సోమవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 631, 612 లలో ఉన్న 30 గుంటల కబ్జా విషయమై రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్డివోకు వినతి పత్రాలను అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా దుబ్బకుంట లోనీ గ్రౌండ్ వాటర్ తమ గ్రామానికి ఎంతో ఉపయోగకరంగా ఉండేదని, దుబ్బకుంటను ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి కబ్జా చేయాలని చూస్తున్నారని, కబ్జా చెర నుంచి నుంచి దుబ్బకుంటను కాపాడాలని అధికారులను కోరారు. కబ్జా దారులపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. తుర్కయంజాల్ గ్రామస్తుల శ్రేయస్సు కోసం ఈ స్థలాన్ని కేటయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎల్బీస్టేడియంలో జరిగే విజయ సంకల్ప సమ్మేళనంను విజయవంతం చేయాలి

### బిజెపి మండల అధ్యక్షుడు బొళ్ళ సుదర్శన్



వలిగొండ వార్త మిర్రర్ మార్చి 11 భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో సోమవారం రోజున స్థానిక మండల కార్యాలయం సి ఎన్ రెడ్డి కాంప్లెక్స్ లో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు అనగా మార్చి 12 వ తారీఖున ఎల్బీస్టేడియంలో జరిగే బూత్ అధ్యక్షులతో విజయ సంకల్ప సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునివ్వడం జరిగింది.వారు మాట్లాడుతూ ఈ సభకు కేంద్ర హెూం, సహకార శాఖ మంత్రి వర్యులు అమిత్ షా ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారు కావున మండలంలో ఉన్న బూత్అధ్యక్షులుమండలంలోని రాష్ట్ర,జిల్లా నాయకులు,మండల కమిటీసభ్యులు,మోర్చా కమిటీ సభ్యులు శక్తి కేంద్ర ఇంచార్జి లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీపిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దంతూరి సత్తయ్య సీలోజి శ్రీరాములు కనతాల అశోక్ రెడ్డి నాగెల్లి సుధాకర్ గౌడ్,బంధారపు రాములు,మారోజు అనిల్ కుమార్ ఎలిమినేటి వెంకటేష్ కందులతానిషా,దయ్యాలవెంకటేష్,మంద నరసింహ,రేగురి అమరేందర్,గండికోట హరికృష్ణ,బుంగమట్ల మహేష్,కొత్తరామచంద్రు,పోలు నాగయ్య లింగం, మందుల నాగరాజు యాస ఆయిల్ రెడ్డి శక్తి కేంద్ర ఇన్చార్జీలు పూర్తి అధ్యక్షులు,నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనం నడిపితే చర్యలు తప్పవు

### విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ కే శివ శంకర్



వార్త మిర్రర్, మల్కాజ్‌గిరి మైనర్లు వాహనం నడిపితే వారి ప్రాణాలకే కాక ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదమని,మైనర్లు వాహనం నడిపి పట్టుపడితే వారితోపాటు వాహన యజమాని పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మల్కాజ్గిరి ట్రాఫిక్ సిఐ కే శివ శంకర్ పేర్కొన్నారు. సోమవారం మల్కాజ్గిరి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మౌలాలి లోని సెయింట్ జుడ స్ స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ శివశంకర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు కావున విద్యార్థులందరికీ నిర్ణీత వయసు వచ్చాక, లైసెన్సు పొందిన తర్వాత మాత్రమే వాహనాలు నడపాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్, మొబైల్ డ్రైవింగ్, ఆపోజిట్ డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్ మొదలగు ట్రాఫిక్ ఉల్లంఘనల వల్ల కలిగే దుష్ఫలితాల గురించి వివరించారు. అలాగే రోడ్డుపైన నడిచేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జీబ్రా క్రాసింగ్ లైన్స్, ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి, ట్రాఫిక్ సైనేజస్ గురించి తెలియజేశారు.విద్యార్థులు స్కూల్ బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు పూర్తి ఆగిన తర్వాతనే బస్సు దిగాలని, బస్సులో ప్రయాణించేటప్పుడు చేతులు, తల కిటికీ అద్దాల బయట పెట్టవద్దు అని, బస్సు ముందు నుండి కానీ, వెనక నుండి కానీ దాటేటప్పుడు దూరంగా వెళ్లి దాటలని, చిన్న పిల్లలను బస్సు వద్దకు రాకుండా చూడాలని చెప్పారు.మొబైల్ ఫోన్లకి స్క్రీన్ గార్డు, పౌచులు వాడే వాహనదారులు తలకు హెల్మెట్ ధరించకపోవడం ఎంత తప్పో తెలియజేశారు. ఫోర్ వీలర్ నడిపేవారు సీడ్ బెల్ట్ తప్పక ధరించాలని వాహనాలను ఎప్పటికప్పుడు కండిషన్లో ఉంచుకోవాలని తెలిపారు. మానవుల తలను కోడిగుడ్డు, పుచ్చకాయలతో పోల్చి అవి రోడ్డుపై పడితే ఎలా పగిలిపోతాయి అలానే తలకు గాయమైన కూడా విలువైన ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని పిల్లలకు వివరించారు.మొబైల్ డ్రైవింగ్ చేసేవారి ఫోన్ కాల్ యమధర్మరాజుకు కనెక్ట్ అవుతుందని, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపేవారి కొరకు యమ భటులు ఎదురుచూస్తూ ఉంటారని సరదాగా చెప్పారు. విద్యార్థులే కాక తమ స్నేహితులు, కుటుంబ సభ్యులు బంధువులు, అందరికీ వీటిని తెలియజేయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ కరస్పాండెంట్ చింతా హరనాధ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు యం. చంద్రకళ తో పాటు ఏ.ఎస్.ఐ రమేష్ కుమార్, కానిస్టేబుల్స్ రాజేష్, రంజిత్, కిరణ్ లతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### రాష్ట్ర మహిళా మోర్చ అధికార ప్రతినిధి గా నీలి గాయత్రి



కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, మార్చి 11. కోరుట్ల పట్టణానికి చెందిన నీలి గాయత్రీ నీ రాష్ట్ర మహిళా మోర్చ అధికార ప్రతినిది గా నియమిస్తూ మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భం గా నీలి గాయత్రి మాట్లాడుతు తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మహిళ మోర్చ అధ్యక్షురాలు శిల్పా రెడ్డి, ఎంపీ ధర్మపురి అరవింద్ జిల్లా అధ్యక్షులు మోర పల్లి సత్య నారాయణ కార్యదర్శి పీసరీ నర్సయ్య, రాష్ట్ర నాయకులు ప్రభరి రమణి, రుద్ర శ్రీనివాస్, డాక్టర్ రఘు, సుఖేందర్ గౌడ్ , జిల్లా మహిళా మోర్చ కార్యదర్శి పూర్ణిమ చౌదరి లకు కృతజ్ఞతలు తెలిపారు. తన పై నమ్మకం తో భాధ్యతలు అప్పగించిన బీజేపి పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీని , మహిళా మోర్చ ను బలోపేతం చేయడానికి కృషీ చేస్తానని, మహిళా సాధికారత దిశగా అడుగులు వేయడం ద్వారా మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే సంకల్పం తో పని చేస్తానని అన్నారు. మోడి పాలన లో మహిళల కు అనేక సంక్షేమ పథకాలు రుపొందించారని, వాటి సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా చేస్తానని అన్నారు.



## మండల కేంద్రంలో సర్వసభ్య సమావేశం

వార్త మిర్రర్ కోరుట్ల ప్రతినిధి మార్చ్ 11: మేడిపల్లి మండల కేంద్రము లోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం రోజు నిర్వహించిన సర్వసభ్య సమావేశం ఎంపీపీ దొనకంటి ఉమాదేవి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు కరువై అధికారుల సమీక్షగా సాదా సీదా గా కొనసాగింది.మేడిపల్లి, బీమారం రెండు మండలాల లోని కొందరు ఎంపీటీసీలు మాత్రమే సమావేశానికి హాజరైనారు.ఈ సమావేశంలో కొండాపూర్ ఎంపీటీసీ మ్యకల రాజు మాట్లాడుతూ కొండాపూర్ ఊర చెరువు లోకి వరద కాలువ తుం ద్వారా వచ్చే నీటి ప్రవాహం రావటం లేదని,ఊరచేరువు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని కాలువ మరమ్మతు పనులు వెంటనే చేయించి ఊర చెరువుకు నీళ్ళ తో నింపాలని ఇరిగేషన్ ఏ ఈ శ్రీనివాస్ ను కోరగా ఏ ఈ కాలువ పూడిక పనులు చేపడుతామని తెలిపాడు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ఆదే రాజన్న,మ్యకల రాజు,చెన్నమనేని రవీందర్ రావు,భూమేశ్ గౌడ్,పన్నాల లావణ్య,నెల్లుట్ల పూర్ణిమ,మ్యాదరి లక్ష్మి,అంకం వినోద,మఖిలి దాసు,మేడిపల్లి తహశీల్దార్ వసంత, బీమారం తహశీల్దార్ రవికిరణ్,ఎంపిడిఓ చిరంజీవి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా మహిళ ఎంపీటీసీలకు, మహిళ అధికారులకు సాల్వతో సన్మానించారు.



## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా డోర్ టు డోర్ పోస్టర్ ఆవిష్కరణ

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 11 యాదగిరిగుట్ట ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య చేతుల మీదుగా యువజన కాంగ్రెస్ డోర్ టు డోర్ క్యాంపెనింగ్, పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఎగ్జిక్యూటివ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, కాంగ్రెస్ పార్టీ జిల్లాఅధ్యక్షులు అండెంసంజీవరెడ్డి,యువజన కాంగ్రెస్ భువనగిరి పార్లమెంటు ఇంచార్జ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,వెలిమినేటి సురేష్,ఆలేరు అసెంబ్లీ ఇంచార్జ్ ఎనగందుల సుధాకర్ పాల్గొని ఎమ్మెల్యే ఐలయ్య మాట్లాడుతూ కార్యకర్తలకు పార్లమెంట్ ఎన్నికల సంబంధించి డోర్ టు డోర్ క్యాంపెనింగ్ గురించి కష్టపడి పని చేయాలని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసే వరకు కార్యకర్తలు రాత్రింబవులు సైనికులు వలె పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమ అధ్యక్షులు, అసెంబ్లీ అధ్యక్షులు నంద రాజ్ గౌడ్, ఆలేరు నియోజకవర్గఉపాధ్యక్షులు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కమిటీసభ్యులు,మండల,పట్టణ అధ్యక్షులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## సి జి ఎస్ నిధులతో పనులు ప్రారంభం

వార్త మిర్రర్ కోరుట్ల ప్రతినిధి మార్చ్ 11: జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని తొంబారావుపేట గ్రామం ఎస్ సీ కాలనీ లో వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో సి జి ఎస్ రెండవ దఫా లో భాగం గా ఏడు లక్షల సీసీ రోడ్డు నిర్మాణం ప్రారబించడం జరిగింది...ఈ కార్యక్రమంలో మండల ఉప అధ్యక్షుడు మార్గం నర్సారెడ్డి, అధికార ప్రతినిధి నాగరాజు, బద్దం రాజేందర్ రెడ్డి, మామిడి రాజశేఖర్ రెడ్డి, రాజేష్, దుబక రాజం, కాలనీ వాసులు పాల్గొన్నారు



## దేశ ప్రజలందరూ మోడీ కుటుంబ సభ్యులుగా భావించాలని.... బిజెపి నాయకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 11... బౌద్ధ నగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు హనుమంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మన దేశ సభ్యులందరూ మోడీ కుటుంబ సభ్యులుగా భావించాలంటూ కార్యక్రమాన్ని మొదలుపెట్టే ముందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మరియు బాబు జగ్జీవన్ రా%శీ% విగ్రహాలకు పూలమాల వేసి పార్సిగుట్ట చౌరస్తాలో మనమంతా మోడీ కుటుంబ సభ్యులము అంటూ నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాచమల్ల కృష్ణమూర్తి, మరియు ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల సత్యనారాయణ, చేనేత సెల్ జిల్లా కన్వీనర్ రాజ్ కుమార్ నేత, విశ్వనాథ్, బిక్షపతి, అశోక్, సత్యనారాయణ తో పాటు ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## హద్దులు నిర్ణయించాలని ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత

వలిగొండ వార్త మిర్రర్ మార్చి 11యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు వెంకటాపురం గ్రామాల మధ్య ప్రభుత్వ స్థలం హద్దులు నిర్ణయించాలని ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల్ కోర్ కమిటీ సభ్యులు కిసాన్ కాంగ్రెస్ నాయకుడు బండారు నరసింహారెడ్డి ఓ బి సి మండల్ అధ్యక్షులు చిలుక మర్రి కనకాచారి మచ్చగిరిగుట్ట మాజీ ధర్మకర్త లింగయ్య యాదవ్ అరూరు మత్స్య కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పిట్టల సుధాకర్,బద్దం రఘుపతి రెడ్డి మొగులయ్య రమేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## దళిత క్రైస్తవులకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ..... దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొ. డాక్టర్ గాలి వినోద్ కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 11... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అడుగడుగున దళిత క్రైస్తవులకు ద్రోహం చేయడం కాకుండా గత మూడు నెలలుగా దళిత క్రైస్తవులపై దాడులు చర్చిల కూల్చివేత కాల్చివేత జరుగుతున్న ముఖ్యమంత్రి స్పందించకపోవడం క్రైస్తవ మైనార్టీ కమిషన్ చైర్మన్ పదవి సైతం తన సామాజిక వర్గానికి తెలంగాణ కానివాడికి కట్టబెట్టడం దుర్మార్గమని దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ ముఖ్యమంత్రి పై ధ్వజమెత్తారు. సోమవారం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ఎదురుగా మార్చి 14న మహబూబ్ నగర్ అంబేద్కర్ కళానిలయంలో దళిత క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు నిరసనగా జరిగే దళిత క్రైస్తవ గర్జన సభ పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొ. గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో సుమారు కోటి మంది ఉన్న దళిత క్రైస్తవుల సత్తా ఏమిటో నిరూపిస్తామని 17 పార్లమెంటు స్థానాల్లో దళిత క్రైస్తవులను పోటీలో నిలబెడతామని ఆయన వెల్లడించారు.





## గుగ్గిళ్ల గ్రామంలో సాయిబాబా14వ వార్షికోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 11

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో సాయిబాబా 14వ వార్షికోత్సవ వేడుకలు సాయిబాబా భజన మండలి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో కలిసి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం వంశీ అయ్యగారు సాయిబాబా భజన మండలి సభ్యులు,గ్రామ ప్రజలతో కలిసి సాయిబాబా కి,ప్రత్యేక పూజలు,పాలాభిషేకం నిర్వహించారు.అనంతరం సాయి బాబా భజన మండలి భక్తులు,గ్రామ ప్రజల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సాయిబాబా ఆశీస్సులు తీసుకొని అన్నదాన కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.ఈ యొక్క అన్నదాన కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి సాయిబాబ ఆశీస్సులు ఉండాలని సాయి బాబా భజన మండలి భక్తులు కోరుకున్నారు.




## పదవ తరగతి ఫలితాల్లో జోగన్ పల్లి ప్రభుత్వ పాఠశాలను మండల స్థాయిలో నిలపాలి

### ఎగ్జామ్ ప్యాడ్ పంపిణీ కార్యక్రమంలో కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, మార్చి 11.తెలంగాణ రాష్ట్రంలో పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి మొదలవుతున్న సందర్భంగా కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామం లోని సోమవారం రోజున జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని , విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎగ్జామ్ ప్యాడ్ లు,పెన్నులు ను కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి పంపిణీ చేశారు.రానున్న పరీక్షల్లో అత్యధిక మార్కులతో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల,జోగన్ పల్లి ని మండలం లో అగ్రగామిగా నిలపాలని తెలుపుతూ, విద్యార్థులందరికీ పరీక్షల గురించి దిశనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రజం,అమర్నాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బిట్కు సహదేవ్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తేలు రాజ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతావేని శేఖర్, సైదు గంగాధర్,ఇంద్రాల హరీష్,నక్క నర్సయ్య, ఇంద్రాల అశోక్,ముత్యపు రాజశేఖర్,కొమ్ము శ్యామ్ కుమార్,తేలు సత్యం,తేలు శ్రీను ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్ రెడ్డినీ కలిసిన నీలం సంజీవరెడ్డి నగర్ కాలనీ వాసులు



అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్:

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని నీలం సంజీవరెడ్డి నగర్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డినీ కాలనీ వాసులు కోరారు. సోమవారం నీలం సంజీవరెడ్డి నగర్ కాలనీ వాసులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రేవెల్లి హరిత యాదగిరి, సామ భీమ్ రెడ్డి, ఒర్సు శ్రీనివాస్, చెక్క ప్రశాంత్, గోరిగె నరసింహ, పూజారి నందీశ్వర్, పట్నం రమేష్ కురుమ, సామ అనిష్ రెడ్డి, ఢిల్లీ జగదీశ్వర్ ముదిరాజ్, గోరిగె శేఖర్, సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఎన్నికలు దేశ ప్రజల భవిష్యత్తుకు ఆధారం

### దేశానికి కమ్యూనిస్టులు అవసరం

### బిజెపిని ఓడించేందుకు కలిసికట్టుగా పోరాడుదాం జూలకంటి



మిర్యాలగూడ, మార్చ్:-11 (వార్త మిర్రర్) త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు దేశానికి దేశ ప్రజల భవిష్యత్తుపై ఆధారపడి ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని అనుదితి ఫంక్షన్ హాల్లో లెనినిజం.. పునాదులు అనే అంశంపై నియోజవర్గ స్థాయి స్టడీ సర్కిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తో కలిసి ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు స్వచ్ఛందంగా జీవించే ఈ దేశంలో మతోన్మాద రాజకీయం జరుగుతుందని ప్రజల మధ్య మత విద్వేషాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందుతున్నారని ఆరోపించారు. మోడీ పాలనలో పేదలు మరింత పేదరికంలో పడిపోయారని కేవలం కార్పొరేట్లకు మాత్రమే ప్రజల సంపాదన దోచిపెడుతున్నాడని విమర్శించారు. ప్రస్తుతం దేశం ప్రమాదకరంలో ఉందని భవిష్యత్తులో మరోమారు మోడీ గెలిస్తే దేశం మరింత ప్రమాదకర స్థితిలో పడిపోతుందని చెప్పారు. రాబోయే రోజుల్లో ఒకే దేశం, ఒకే మతం, ఒకే ఆహారం, ఒకే ఎన్నిక అమలకు వస్తుందని మోడీని ఓడించి దేశాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. బిజెపి వ్యతిరేక ఓటు చీలకుండా దేశవ్యాప్తంగా ఇండియా కూటమి ఏర్పడిందని, బిజెపిని ఓడించడమే లక్ష్యంగా పోరాడుతున్నామని చెప్పారు.ఈ ఎన్నికల్లో బీజేపీ ని ఓడించి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. దేశానికి కమ్యూనిస్టులు అవసరమని ఎన్నికల్లో కమ్యూనిస్టులు కీలకపాత్ర పోషిస్తారని చెప్పారు. ఎన్నికల బాండ్లు కొనుగోలు చేయని ఏకైక పార్టీగా కమ్యూనిస్టు పార్టీ ఉందని చెప్పారు. మోడీ ఒత్తిడికి తట్టుకోలేక ఎన్నికల కమిషన్ చైర్మన్ రాజీనామా చేసినట్లు అర్థమవుతుందని ఎలాగైనా అధికారం నిలుబెట్టుకోవాలని మోడీ కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రవి నాయక్, నూకల జగదీష్ చంద్ర, భవాండ్ల పాండు, వినోద్ నాయక్, పరుశురాములు, రాగిరెడ్డి మంగా రెడ్డి, వరలక్ష్మి, తిరుపతి రామ్మూర్తి, సీనియర్ నాయకులు గాదె పద్మ, సత్యనారాయణ రావు, కృపాకర్ రెడ్డి, పగిడోజు రామ్మూర్తి, పాపా నాయక్ పాల్గొన్నారు.



## పండుగలను మతాలకు అతీతంగా శాంతియుతంగా జరుపుకోవాలి డి.ఎస్.పి రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ, మార్చి 11:-( వార్త మిర్రర్) శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని మిర్యాలగూడ డీఎస్పి కె.రాజశేఖర్ రాజు కోరారు. సోమవారం మిర్యాలగూడ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో రంజాన్ పండుగ మాసం ప్రారంభం సందర్భంగా పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గలమస్జీద్ల అధ్యక్ష, కార్యదర్శులు, ముస్లిం మత పెద్దలు, వార్డు కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు, హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ అందరూ ప్రతి పండుగను మతాలకు అతీతంగా శాంతియుతంగా నిర్వహించుకోవాలని, చట్టాన్ని అతిక్రమించకుండా ఉపవాసాలు, పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని, చట్టాన్ని అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని సూచించారు. సమావేశంలో మిర్యాలగూడ ఒకటో, రెండో పట్టణ ఇన్స్పెక్టర్లు సుధాకర్, నాగార్జున, ఎస్ఐలు రాంబాబు, కృష్ణయ్య, ట్రాఫిక్ ఎస్ఐ మోహన్ పాల్గొన్నారు.




## కోల్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్ల, క్లీనర్ల వేతనాలు పెంచాలి

పెరిగిన ధరలకు అనుగుణంగా సింగరేణి కోల్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్ల,క్లీనర్ల వేతనాలు పెంచాలని సింగరేణి కోల్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి)బెల్లంపల్లి డివిజన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి పౌల్ లు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఏఐటీయూసి కార్యాలయంలో యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,సింగరేణి బెల్లంపల్లి రీజియన్ పరిధిలోని మందమర్రి, బెల్లంపల్లి, శ్రీరాంపూర్ ఏరియాలలో పనిచేస్తున్న కోల్ ట్రాన్స్ పోర్ట్ కార్మికుల వేతనాలు డ్రైవర్లకు 32వేలు, క్లీనర్లకు 18వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు.కోల్ ట్రాన్స్ పోర్ట్ కార్మికులు గత అనేక సంవత్సరాలుగా చాలీచాలిన వేతనాలు పొందుతూ, సింగరేణి అభివృద్ధి చెందడంలోనూ, సంస్థకు లాభాలు రావడంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. సింగరేణి బొగ్గును రవాణా చేస్తూ, సింగరేణికి పరోక్షంగా సేవ చేస్తున్నారన్నారు. కానీ వారికి కార్మిక చట్టాలు అమలు చేయకపోవడం వలన వారు శ్రమదోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు ప్రతినెల 10వ తేదీ లోపు బ్యాంకుల ద్వారా వేతనాలు చెల్లించాలని,ఈపిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, 20లక్ష రూపాయల భీమా కల్పించాలని, 8గంటల పని విధానం అమలు చేయాలని, బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వారికి క్యాంటీన్ సౌకర్యం కల్పించాలన్నారు. లేని పక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బొబ్బెర రవి, జనార్ధన్, ఎస్కె షంషీర్, కిరణ్ కుమార్, మద్ది రెడ్డి, తిరుపతి, అంకుష్ తదితరులు పాల్గొన్నారు.



## కొత్త పదవులు వరించిన బిజెపి నాయకులకు ఘన సన్మానం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 11.. సికింద్రాబాద్ జిల్లా కు చెందిన పలువురి బిజెపి నాయకులకు నూతనంగా పదవులు వరించాయి. మహంకాళి జిల్లా బిజెపి జిల్లా నుండి వివిధ నాయకులకు బాధ్యతలు వచ్చిన సందర్భంగా వారికి సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ టి.రాజశేఖర్ రెడ్డిశాలువలతో సత్కారం చేశారు.సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజవర్గంలో తార్నాక డివిజన్ నుంచిమహంకాళి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు గా డి. అనిత సుధాకర్,మెట్టు గూడ డివిజన్ నుంచిఅసెంబ్లీ బీజేపీ జాయింట్ కన్వీనర్ గా సేతి మహేష్, మహంకాళి జిల్లా లింగిస్టిక్ జాయింట్ కన్వీనర్ గారాజేష్ నాయర్,బౌద్ధ నగర్ డివిజన్ నుండి బిజెపి అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ గా సాయి దత్తు,ఓబీసీ అసెంబ్లీ కన్వీనర్ గా సతీష్ రాజు లనుశాలువలతో సత్కరించి అభినందించారు.

## కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం

### కార్మిక సంక్షేమం, యూనియన్ బలోపేతానికి శ్రమించండి

### ఎస్సిడబ్ల్యూయు రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య

### కేకే 5 గని ఇంచార్జ్ గా కంది శ్రీనివాస్

### గని ఫిట్ కార్యదర్శిగా గాండ్ల సంపత్ ఎన్నిక



మందమర్రి మార్చి 11: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి కార్మికులు ఎంతో నమ్మకంతో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసి ని గెలిపించినందుకు, వారి నమ్మకం నిలబెట్టుకొని వారి సంక్షేమానికి పాటుపడతామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసి) రాష్ట్ర అధ్యక్షుడు,జెబిసిసిఐ ఏఐటీయూసి పర్మినెంట్ సభ్యుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో యూనియన్ బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం అధ్యక్షతన ఏరియాలోని కేకే 5గని నూతన ఫిట్ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశానికి సీతారామయ్య ముఖ్య అతిగా హాజరైయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,ముందుగా నూతనంగా ఎన్నుకోబడిన ఫిట్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కమిటీ సభ్యులు కార్మిక సంక్షేమం కోసం, యూనియన్ బలోపేతానికి నిరంతరం శ్రమించాలని కోరారు. గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలు ఒక్కొక్కటిగా తప్పకుండా నిర్వహిస్తామని తెలిపారు. కార్మికులు సిఎంపీఎఫ్ రుణాల విషయంలో చాలా ఇబ్బందులు పడుతున్నారని,ఏఐటీయూసి



కృషి వలన సమస్య పరిష్కారం చేయడం జరిగిందన్నారు. సిఎంపిఎఫ్ పూర్తిగా ఆన్లైన్ లోకి మారుతుందని, మరో నెల రోజుల్లో దీనికి సంబంధించిన ఉత్తర్వులు వెలుపడతాయని తెలిపారు. అనంతరం కొంతమంది కార్మికులు యూనియన్లో చేరగా వారికి ఆయన యూనియన్ కండువాలు కప్పి సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఏరియాలోని కేకే 5 గని ఏఐటీయూసి నూతన ఫిట్ కంపెనీ ఎన్నుకోగా, గని ఇంచార్జ్ గా కంది శ్రీనివాస్, ఫిట్ ఉపాధ్యక్షుడిగా గోవిందుల రమేష్, ఫిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, అసిస్టెంట్ కార్యదర్శిగా ప్రేమ్ లాల్, కమిటీ సభ్యులుగా 18 మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పెద్దపల్లి బానయ్య,కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు జెట్టి మల్లయ్య, యూనియన్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## సోమవారం రోజు యాదాద్రి లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాల ప్రారంబానికి హాజరై పట్టు వస్త్రాలు సమర్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 11 :

యాదగిరగుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ నుముల రేవంత్ రెడ్డి సోమవారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇవాళ్టి నుండి యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. స్వస్తివచనంతో యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. సీఎం రేవంత్ రెడ్డి బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. 11 రోజుల పాటు యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. యాదగిరిగుట్టలో బ్రహ్మోత్సవాల్లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు కూడ పాల్గొన్నారు.ప్రత్యేక హెలికాప్టర్ లో యాదగిరిగుట్టకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, కలెక్టర్, డీసీపీలు స్వాగతం పలికారు. హెలిపాడ్ నుండి ఆలయ ప్రాంగణానికి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులకు పూర్ణకుంభంతో అర్చకులు స్వాగతం పలికారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో రేవంత్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి అమ్మవార్లకు రేవంత్ రెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు. ముఖ్యమంత్రి వెంట డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి ,మాజీ మంత్రి వర్యులు మోత్కుపల్లి నర్సి%శీ%హులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి,రాష్ట్ర నాయకులు జనగాం ఉపేందర్ రెడ్డి, యేల్లంల సంజీవ రెడ్డి,తుర్కపల్లి మండల కాంగ్రెసు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



### ప్రజావాణి అర్జీల సత్వర పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి ...గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ మార్చి 11.... ప్రజావాణి అర్జీల సత్వర పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను డిప్యూటీ మేయర్ కు విన్నవిస్తూ అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ... నగరంలోని ప్రజలకు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం హెడ్ ఆఫీస్, జోనల్, సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు వచ్చిన విన్నపాలను వారం రోజుల్లోగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వ్యక్తిగత సమస్యల పై ఎక్కువ విన్నపాలు వస్తున్నట్లు వివరించారు. సమస్య పరిష్కారం అయినట్లు అర్జీదారునికి లేఖ పూర్వకంగా తెలియ జేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ రాజేంద్రప్రసాద్ నాయక్, అడిషనల్ కమిషనర్లు నళిని పద్మావతి, మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## తాట్లవాయి నాగెల్లి సురేష్ హత్య కేసు మిస్టరీని చేదించిన పోలీసులు

### విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన జగిత్యాల డి.ఎస్.పి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 11 గత గురువారం రోజు జగిత్యాల జిల్లా రాయికల్ మండలం తాట్లవాయి లో జరిగిన నాగెల్లి సురేష్ హత్య కేసు మిస్టరీ ఎట్టకేలకు వీడింది. సోమవారం మధ్యాహ్నం రాయికల్ పోలీస్ స్టేషన్లో జగిత్యాల డిఎస్పి రఘు చందర్ రూరల్ సి ఐ అరిఫ్ అలీ ఖాన్, రాయికల్ ఎస్ ఐ అజయ్ తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గతంలో నాగెల్లి భూమేష్ అనే వ్యక్తి సురేష్ ని చంపుతానని బెదిరించాడని తెలుపగా,అదే సమయానికి భూమేష్ ఊరిలో లేకపోవడంతో అనుమానంతో పోలీసులు రెండు బృందలుగా గాలించారు.తేదీ 11-03-2024 సోమవారం ఉదయం 6 గంటలకు నిందితుడు ఇంటివద్ద ఉన్నాడని సమాచారాన్ని తెలుసుకొని పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల ప్రాథమిక విచారణలో నిందితుడు నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు. తన భార్యతో సన్నిహితం గా ఉంటున్నాడనే అనుమానంతో ఈ హత్య చేసినట్లు నిందితుడు తెలిపాడని పోలీసులు తెలిపారు. హత్య చేయడానికి వాడిన కత్తిని, మొబైల్ ని స్వాదీనం చేసుకున్నామని, ముద్దాయిని రిమైండుకు తరలిస్తున్నట్లు ప్రెస్ మీట్ లో పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డిఎస్ పి రఘు చందర్, జగిత్యాల రూరల్ సి ఐ అరిఫ్ అలీ ఖాన్, రాయికల్ ఎస్ ఐ అజయ్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



### ఇందిరా నగర్ కాలనిలో బోరు మరియు మోటర్ ఏర్పాటుకు సహకరించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

### “కృతజ్ఞతలు తెలిపిన స్థానికులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు”

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 11 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ఇందిరా నగర్ కాలనీవాసులకు నీటి ఎద్దడిని అరికట్టేందుకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి , మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ శాసన సభ్యులు బీర్ల అయిలయ్య దృష్టికి తీసుకెళ్లగా వారు తక్షణమే స్పందించి ఎస్డీఎఫ్ నిధులతో బోరు మోటర్ ఏర్పాటు మంజూరికి కృషి చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా నేడు ఇందిరా నగర్ కాలని చర్చి దగ్గర బోరు వేయడం, సక్సెస్ కావడం సంతోషంగా ఉందని అందుకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకి కృతజ్ఞతలు తెలిపారు. వారితో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం, కొండపల్లి ముత్యాలు, ఎలగందుల శ్రీనివాస్,లోడి మహేష్,గుండెగాని కిరణ్,పాస్టర్ సోలేమాన్, కాలనివాసులు తదితరులు పాల్గొన్నారు.



### శ్రీశ్రీశ్రీ బసవ లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 11 :యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం దంతూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ బసవ లింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , స్థానిక ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి , వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్ , సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సామ రవీందర్ రెడ్డి , ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్ మరియు మండల నాయకులు పాల్గొన్నారు.



## యాదాద్రి లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి ఘోర అవమానం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 11 : రెడ్డీ లంతా పైన కూర్చోని.. దళితుడైన బట్టిని కింద కూర్చోబెట్టి అవమానించారు. అలాగే తుంగతుర్తి నియోజకవర్గ శాసన సభ్యులు మందుల సామేల్ ని నిలబెట్టారు. నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశంని కూడా నిలబెట్టారు.”“ఇదేనా ప్రజా దర్బార్ప్రజా పరిపాలన విధానం”తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అనే విషయాన్ని కూడా మీరు దృష్టిలో పెట్టుకొనిగౌరవించడం నేర్చుకోవాలని అన్నారు. మరి ఇంత చులకన భావం ఏర్పడుతుంది ఎందుకు ?మీకుదళిత నాయకులపైనా దళిత సమాజంపైనా...దళితుల ఆత్మ గౌరవాన్నిఅగౌరవ పరచాలి అని చూస్తేమాత్రం మీ ప్రభుత్వానికి తప్పదుభారీ మూల్యం... అని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్రం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కూరెళ్ళ రమేష్ మాదిగ అన్నారు.బట్టి విక్రమార్కకితక్షణమే రేవంత్ రెడ్డిక్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నా. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్రం ఆత్మకూరు(ఎం) మండల నాయకులు కొంపెల్లి వెంకటేష్ బొట్ల శ్రీను కొంగరి రామచంద్రు వస్తుపుల ఎల్లయ్య కదిరి నవీన్ మేడి శీను మేడిచంద్రయ్య కుమ్మరు కుంట్ల ఆగయ్య కుమ్మరి కుంట్ల మల్లేష్ ఇంద్రాల శ్రీను బొడ్డు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



### ఆరు నెలల నుంచి జీతాలు రాలేదని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి వినతిపత్రం ఆందచేసిన గ్రామ పంచాయతీ కార్మికులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 11 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గత ఆరు నెలల నుంచి జీతాలు వేతనాలు రాలేదని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి ఆత్మకూరు(ఎం) మండల ఉద్యోగ కార్మికులు వేతనాలు వెంటనే చెల్లించాలని మెమోరండము ఇవ్వటం జరిగినది. ఇందులో పాల్గొన్నవారు రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డి, జిల్లా నాయకులు స్వామి, మండల నాయకులు కూరెళ్ళ కిష్టయ్య, కలవల లక్ష్మయ్య, ఎం పద్మ, ఎం యాదయ్య, మల్లయ్య, కవిత, తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రికి దళిత బహుజన బిడ్డలను అవమానించటం తగునా

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 11 :

యాదాద్రి భువనగిరి జిల్లా యాదాద్రి దేవాలయం సాక్షిగా దళితుడైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని, బహుజన బిడ్డ కొండా సురేఖను ఘోరంగా అవమానించిన సీఎం రేవంత్ రెడ్డి.వారు పైన కూర్చొని భట్టి విక్రమార్కను, కొండా సురేఖను కింద కూర్చోపెట్టి అవమానించిన రేవంత్ రెడ్డి, సహచర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి.దళిత బహుజన బిడ్డలను అవమానించటం తగునా అని రేవంత్ రెడ్డి దళిత బహుజనులకు క్షమాపణ చెప్పాలని దళిత బహుజన నాయకుల డిమాండ్.



## నీటిని ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

మందమర్రి మార్చి 11: వార్త మిర్రర్ ప్రతినిధి వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మండలంలోని అందుగులపేట, పులిమడుగు, బొక్కలగుట్ట గ్రామపంచాయతీలలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టి తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ కడారి జీవన్ కుమార్ కోరారు. ఈ మేరకు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్, మండల తహశీల్దార్ కే చంద్రశేఖర్,ఎంపీఓ బీరయ్య లకు వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,మండలంలోని అందుగులపేట, పులిమడుగు, బొక్కలగుట్ట గ్రామపంచాయతీలలో మిషన్ భగీరథ ఇంటింటి నల్ల కనెక్షన్ నీరు చాలా కాలంగా రావడంలేదని వివరించారు., ఈ ప్రాంత ప్రజలకు నీటి సమస్య తీవ్రంగా ఉన్నందున సంబంధిత అధికారులు వెంటనే మిషన్ భగీరథ పైపులైన్ లకు మరమ్మతులు చేపట్టి త్రాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగుంట రాజయ్య కార్తీక్,శేఖర్, సురేష్,సందీప్ లు పాల్గొన్నారు.



### యాదగిరి గుట్ట బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 11 :

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో గల శ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి ఆలయం లో ఉప ముఖ్యమంత్రి భట్టికి

### మంత్రి కొండా సురేఖ కు జరిగిన అవమానం

### యావత్ దళిత, బీసీ, మహిళా లోకానికి జరిగిన అవమానమే

### “ప్రోటోకాల్ తప్పిన యాదాద్రి ఈవో పై కఠిన చర్యలు తీసుకోవాలి”

### “తక్షణమే దళిత, బీసీ, మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలి”



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 11 :యాదాద్రి భువనగిరి జిల్లాలోని శ్రీ యాదాద్రి లక్ష్మీ నర్సింహ్మా స్వామి ఆలయాన్ని తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ అధినేతగా ఉప ముఖ్యమంత్రి, మంత్రులతో కలసి దర్శించుకున్న అనంతరం జరిగిన ఆశీర్వచన కార్యక్రమంలో ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు పైన కూర్చుని దళిత సామాజిక వర్గానికి చెందిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను, బీసీ సామాజిక వర్గానికి చెందిన దేవాదాయ శాఖ మంత్రి మహిళా అయిన కొండా సురేఖను దిగువ కూర్చో పెట్టడం అత్యంత అమానవీయం అని ఈ సంఘటన యావత్ అట్టడుగు వర్గాల సముదాయానికి, మహిళా లోకానికి జరిగిన అవమానంగా భావిస్తూ ఈ ఘటనను మాదిగ దండోరా పక్షాన, సబ్బండ మహాజన వర్గాల పక్షానా ఖండిస్తున్నాము.కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించకుండా వ్యవహరించిన యాదాద్రి ఈవో పై సస్పెండ్ వేటు వేసి కఠిన చర్యలు తీసుకోవాలని యావత్ దళిత, బీసీ వర్గాలకు, మహిళా సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం.ప్రజపాలన అని చెప్పి అధికారం లోకి వచ్చిన తర్వాత దొరల రాజ్యం పోయి రెడ్ల రాజ్యం వచ్చినట్లుగా ప్రవర్తన ఉందనిఇది ఎంత మాత్రం సహించరానిదని భావిస్తున్నాం.జరిగిన ఘటన పై తక్షణమే దళిత, బీసీ, మహిళా వర్గాలకు క్షమాపణ చెప్పకుంటే మహాజన నేత ఎమ్మార్పియస్ అధినేత మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు దండోరా పక్షాన ఆత్మగౌరవ ఉద్యమాన్ని నిర్మించి పాలకుల తీరును ప్రజల్లో ఎండగడుతమాని యం యస్ పీ జిల్లా కో ఆర్డినేటర్ నల్ల చంద్ర స్వామి మాదిగ అన్నారు.జరిగిన ఘటన పై పూర్తి విచారణ జరిపి భాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన యూత్ కాంగ్రెస్ నాయకులు లోడి రాజు గౌడ్



ఆత్మకూర్(ఎం)వార్త మిర్రర్ మార్చి 11 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన యూత్ కాంగ్రెస్ నాయకులు లోడి రాజు గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ఈ పథకం ద్వారా ఇల్లు లేని పేద మధ్య తరగతి కుటుంబాలకు మేలు జరుగుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ఉచిత విద్యుత్ 500లకే గ్యాస్ 10 లక్షల ఆరోగ్య భీమా పథకాలతో ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పథకాలతో ముందడుగు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని తెలిపారు.

### యాదాద్రి దేవస్థానంలో ఉప ముఖ్యమంత్రికి ఘోర అవమానం

### “ఇదేం ప్రజా పాలన ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు మేడి శ్రీనివాస్”



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 11 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పరిధిలోని పల్లెర్ల గ్రామంలో ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు మేడి శ్రీనివాస్ మాట్లాడుతూ యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో అగ్రకులాల మంత్రులు కుర్చీలో కూర్చొని దళితుడైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని కింద కూర్చోబెట్టి ఘోర అవమానం చేసిన సందర్భాన్ని ఎం ఆర్ పి ఎస్ తరుపున తీవ్రంగా ఖండించారు . మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి , ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పెద్ద తేడా ఏమి లేదని అన్నారు . ఇద్దరిది అగ్రకుల అహంకారం తప్ప వేరే ఏమి లేదు అని అన్నారు . ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి తరువాత ఉప ముఖ్యమంత్రి పక్కన ఉండాలి కాని యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో ముఖ్యమంత్రి , మంత్రులు పైనా ఉప ముఖ్యమంత్రి కింద ఇదేనా ప్రజా పాలన అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు . ఇకనైనా దళిత శాసనసభ సభ్యులకు మర్యాద ఇవ్వాలని లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో దళితుల సత్తా చూపిస్తామని అన్నారు .



### నిశ్చితార్థం వేడుకలో పాల్గొన్న యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి భాషబోయిన నవీన్ యాదవ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 11 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు నర్రముల గణేష్ బామ్మర్ది నిశ్చితార్థం వేడుకలో పాల్గొన్న యాదవ హకుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి భాషబోయిన నవీన్ యాదవ్, జిల్లా అధ్యక్షులు భాషబోయిన ప్రదీప్ యాదవ్, మహేష్,రవి ఉపేందర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తిని వీడి సత్ప్రవర్తన కలిగి ఉండాలి

## మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి

మందమర్రి మార్చి 11: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్ల కార్యకలాపాలు పోలీసు నిఘాలో ఉన్నాయని, చట్టం నుండి ఎవరు తప్పించుకోలేరని, ఇప్పటికైనా రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లు తమ నేర ప్రవృత్తిని విడనాడి సత్ప్రవర్తన కలిగి ఉండాలని మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి సూచించారు.సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆయన రౌడీ,సస్పెక్ట్ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా రౌడీ, సస్పెక్ట్ షీటర్ల నేర చరిత్ర, ప్రస్తుత జీవన విధానం, స్థితిగతులను, నేర ప్రవృత్తి వైపు తిప్పడానికి ప్రేరేపించిన పరిస్థితిలను వారి నుండి అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,ఫోరెన్సిక్ మాడ్యూల్స్, శాస్త్రీయ దర్యాప్తు పద్ధతుల పురోగతితో నేరస్తులు చట్టం నుండి తప్పించుకోవడం అసాధ్యమని తెలిపారు.నేరస్తులు ఏ నేరం చేసిన పోలీసులు ట్రాక్ చేస్తారనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని సూచించారు. నేరస్తులు తమ అకృత్యాలు పునరావృతం కాకుండా సరైన మార్గదర్శకత్వంతో వారి ఆలోచన విధానం మార్పు తీసుకురావడానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.మొండిగా తమ పాత పద్దతులు వదులుకోని వారి మీద అదే విధంగా మళ్ళీ నేరాలు చేసే వారిపై ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ (పిడి యాక్ట్) నమోదు చేయడానికి సైతం వెనకాడబోమన్నారు. నేరం చేసే ముందు రౌడీ, సస్పెక్ట్ షీటర్లు వారి భవిష్యత్తు, వారి కుటుంబాల గురించి ఆలోచించాలని సూచించారు. మంచిగా మారి ఎలాంటి




నేరాలు చేయకుండా సామాజిక అభివృద్ధికి దోహదపడినట్లయితే వారి షీట్లు తొలగించేందుకు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో సర్కిల్ పరిధిలో గల రౌడీ,సస్పెక్ట్ షీటర్లు ఎటువంటి అలజడి సృష్టించకుండా మంచి ప్రవర్తన కోసం బైండోవర్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్,ఏఎస్ఐ మల్లేశం,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## సిఐ ని సన్మానించిన ఆది జాంబవ సంఘం నాయకులు

మందమర్రి మార్చి 11: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణ నూతన సిఐ గా కే శశిధర్ రెడ్డి ఇటీవల బాధ్యతలు స్వీకరించగా సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్లో పట్టణ ఆది జాంబవ సంఘం నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా పట్టణ మున్సిపల్ కార్యాలయంలో పట్టణ మున్సిపల్ నూతన కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు ను సైతం ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఆది జాంబవ సంఘం పట్టణ అధ్యక్షుడు వాసాల శంకర్,వర్కింగ్ ప్రెసిడెంట్ భీదునూరి శంకర్,గౌరవ అధ్యక్షుడు కంబాల రాజనర్సు, ప్రధాన కార్యదర్శి ఆరుముళ్ళ పోశం, ఉపాధ్యక్షుడు కల్వల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులు దాసరి రాజనర్సు, రేగుంట రాజన్న, దాసరి ఎల్లారం, నాయిని శంకర్,నాయకులు గసిగంటి మల్లయ్య, ఆసం కొమరయ్య, వేల్పుల దుర్గాప్రసాద్,నర్వేట్ట లక్ష్మణ్, పులిపాక గట్టయ్య, సంగి రవి, ఆరుమూళ్ల నర్సింగరావు, కాసిపేట సుధాకర్, చిలుక వెంకటేష్ లు పాల్గొన్నారు.



## చింతలూరు సాగునీరు, త్రాగునీరు సమస్యను తీర్చాలని గ్రామ ప్రజలు వినతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 11

రాయికల్ మండలం చింతలూరు గ్రామ ప్రజలు గ్రామంలో సాగునీరు, త్రాగునీరు సమస్యను కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ శ్రీ టి జీవన్ రెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించగా ఎమ్మెల్సీ వెంటనే స్పందించి డి 53 1ఎల్ 7ఆర్ మరియు 8 అర్ కెనాల్ ద్వారా చింతలూరు మోతుకుల కుంటలో నీరు నింపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వచ్చే విడత ద్వారా మోతుకుల కుంటను నింపుతామని అధికారులు తెలపడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్, భూపతిపూర్ సింగిల్ విండో డైరెక్టర్ అంజిత్, కాంగ్రెస్ నాయకులు బానోత్ రమేష్ నాయక్, ముంజం రాజు, అనుపురం సుధాకర్, ముద్దం రమేష్, రమణయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్డీవో వినతి పత్రము

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 11చౌటుప్పల్ మండల కేంద్రంలో ఆర్డీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం వినతి పత్రం అందజేశారు భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి యాసింగు సీజన్లో ఎండుతున్న వరి పంటలను సర్వే చేసి రైతులకు పంట నష్టం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలి.మండలంలోని అన్ని గ్రామాలలో నీటి సమస్యలను పరిష్కరించాలి ఎండిపోయిన ప్రతి పంటలకు ఎకరానికి 30 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలి డిమాండ్ చేశారు.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి రైతు సంఘం మండల కార్యదర్శి మాజీ సింగల్ విండో చైర్మన్ చేరిక సంజీవరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు సిఐటియు మండల కార్యదర్శి ఎండి పాషా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస చారి మహిళా సంఘం నాయకురాలు చీరిక అలివేలు సిపిఐఎం టౌన్ కార్యదర్శి బండారు నరసింహ, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు పొట్ట శ్రీనివాస్, జిఎంపిఎస్ మండల కార్యదర్శి కొండే శ్రీశైలం, రైతు సంఘం టౌన్ అధ్యక్షులు ఆకుల ధర్మయ్య, రైతు సంఘం నాయకులు సప్పిడి లక్ష్మారెడ్డి, చప్పిడి రాఘవరెడ్డి, బోయ యాదయ్య, కొంతం శ్రీనివాస్ రెడ్డి,ఎండి రేష్మ, బాల నరసింహ, వల్లూరి శ్రీశైలం, కడగంచి చలమందరాజు, మంద నర్సిరెడ్డి, మానే కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు..



## అభివృద్ధి పనులు ప్రారంభం

మందమర్రి మార్చి 11: వార్త మిర్రర్ ప్రతినిధి

మండలంలోని వెంకటాపూర్, మామిడిగట్టు గ్రామాలలో చేపట్టనున్న అభివృద్ధి పనులను సోమవారం మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు.మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో మండల నిధుల నుండి 5 లక్షల రూపాయల వ్యయంతో సైడ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు.అదేవిధంగా మామిడిగట్టు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పలు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి వేల్పుల రవి, ఎంపీపీ గుర్రం మంగా శ్రీనివాస్ గౌడ్,వెంకటాపూర్ ఎంపిటిసి శీలం సూరమ్మ, మండల పంచాయతీ అధికారి బి బీరయ్య,ఆయా పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన రాచకొండ సిపి తరుణ్ జోషి

పహాడీషరీఫ్ వార్త మిర్రర్ మార్చ్ 11 : రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు మరియు సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ శ్రీ తరుణ్ జోషి ఐపిఎస్ గారు ఈ రోజు మహేశ్వరం జోన్ పరిధిలోని పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్, సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. కమిషనర్ స్వయంగా సిబ్బంది ప్రతీ ఒక్కరి పని విధానాన్ని పరిశీలించి, విధి నిర్వహణలో ఉపయోగపడే పలు రకాల మెళకువలను సిబ్బందికి తెలియజేశారు. స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. అధికారులు మరియు సిబ్బందితో మాట్లాడి పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ సునీత రెడ్డితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిడిఓ

మందమర్రి మార్చి 11: వార్త మిర్రర్ ప్రతినిధి

మండలంలోని బొక్కల గుట్ట గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులను సోమవారం మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఉపాధి హామీ కూలీలకు తగు సలహాలు సూచనలు అందజేశారు. అదేవిధంగా గ్రామంలోని నర్సరీని సందర్శించి, ఎండలు నుండి మొక్కల సంరక్షణ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు మార్గదర్శకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



## అర్హులైన పేద మహిళ అక్క చెల్లెమ్మలు సొంత ఇంటి కలల నెరవేర్చే ప్రభుత్వమే జగనన్న ప్రభుత్వం

విశాఖపట్నం వార్త మిర్రర్ ఈరోజు మధ్యాహ్నం 3.00 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ %ే ూ% లిజగన్మోహన్ రెడ్డి గారి ఆదేశానుసారంగా మేరకు మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ ఆడారి ఆనంద్ కుమార్ గారి సూచన మేరకు 58 వ వార్డ్ పరిదిలో గల ములగాడ -2, కోడిపందాల దిబ్బ, ఉప్పర కాలనీ సచివాలయం పరిధిలో పిలకవానిపాలెం, కోడిపందాలు దిబ్బ ,ఉప్పర కాలనీ కమ్యూనిటీ హాల్ లో 1 వన్ సెంటు 48 గజాల ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పట్టాల పంపిణీ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు దాట్ల శ్రీనివాసరాజు గారు, మండల క్లస్టర్ అధ్యక్షులు శ్రీ అంగా రాంప్రసాద్ గారు, జెసిఎస్ కన్వీనర్, మాజీ కార్పొరేటర్ పిల్ల కన్నబాబు గారు చేతులమీదుగా పట్టాల పంపిణీ కార్యక్రమం వైభవంగా జరిగింది.ఈకార్యక్రమంలో శ్రీ దాట్ల శ్రీనివాసరాజు గారు మాట్లాడుతూ ఈరోజు సుమారు 356 మందికి పట్టాలు పంపిణి చేయడం చాలా ఆనందంగా వుంది అని తెలిపారు. అర్హుడైన ప్రతి పేదవాడు కల నెరవేర్చే ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం అని, మళ్ళీ జగమోహన్ రెడ్డి గారిని గెలిపించుకుంటే మరెంతో సంతోషం తో ఉంటాము అని తెలిపారు. ఈ కార్యక్రమములో మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీ చుక్కా వరలక్ష్మి గారు, సీనియర్ నాయకులు గొందేశి పెదసత్యనారాయణరెడ్డి, చెరుకూరు ముకుందరావు, స్థానిక సచివాలయం కన్వీనర్లు పిట్ట అప్పల రెడ్డి గారు, సిరిపురం సత్యవతి, సుబ్బలక్ష్మి, అయినవిల్లి రాంబాబు, పి.జగన్నాథం, కనకమహాలక్ష్మి, దానాద్రి రామారావు, పెద్దింటి భాస్కరరావు వార్డ్ నాయకులు అప్పన్న, పిలక వెంకటరత్నం, కోటా కృష్ణారెడ్డి, రాజ్యలక్ష్మి వార్డు డ్వాక్రా సి ఓ వెంకటరమణ , సచివాలయం అడ్మిన్ లు,వెల్ఫేర్ సెక్రెటరీ లు, డ్వాక్రా ఆర్పీ లు , వాలంటీర్లు,గృహ సారథులు అధిక సంఖ్యలో లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మందమర్రి మార్చి 11: వార్త మిర్రర్ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్, మండల తహశీల్దార్ కే చంద్రశేఖర్ లు కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. నేటి ప్రజావాణి కార్యక్రమంలో నాలుగు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా అల్లిపూర్ లో శ్రీ రాజారాజేశ్వర స్వామి రథోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 11రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామము లో శ్రీ రాజా రాజేశ్వర స్వామి రథోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది. పురా విదుల గుండా రథం లో ఊరేగింపు గా వెల్లిన శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారిని భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ రథోత్సానికి యూత్ సభ్యులు చాలా సహకరించి కార్యక్రమం విజయవంతం చేశారు. అనంతరము అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతి సెక్రటరీ శేకర్, స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు మోర విజయలక్ష్మి వెంకటేశ్, ప్యాక్స్ చైర్మన్ రాజలింగం, ఆలయ కమిటీ అధ్యక్షుడు నామాని శేఖర్ మరియు మాజీ తాజా సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, పుర ప్రముఖులు, గ్రమ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే బాలునాయక్ ను సత్కరించిన జనరల్ సెక్రెటరీ చరణ్

దేవరకొండ మార్చి 11 వార్త మిర్రర్ :దేవరకొండ మండలం కమలాపురం గ్రామంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం నాడు వీరభద్ర స్వామి దేవాలయంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయకులు మర్యాదపూర్వ కంగాకలిసిన దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ దుబ్బచరణ్. అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ తో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని శాలువాలతో సత్కరించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా వీరభద్ర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన రథోత్సవం, అగ్నిగుండాల్లో కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. వారితోపాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు...

## సిఎంనీ కలిసిన భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోత్నక్ ప్రమోద్ కుమార్



ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 11 :

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోత్నక్ ప్రమోద్ కుమార్ సోమవారం రోజు యాదగిరిగుట్టలో నిర్వహించే శ్రీ శ్రీ యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి దంపతులు మరియు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లను కలిసిన పోత్నక్ ప్రమోద్ కుమార్.

# కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మార్చి 11 రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అన్నారు.సోమవారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే పట్టణంలోని బాలుర పాఠశాలలో చేపట్టిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ శిబిరంలో 250మందికి కంటి పరీక్షలు చేయగా 150 మందికి కంటి ఆపరేషన్ కోసం గుర్తించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటి వరకు లయన్స్ క్లబ్ సుమారు 1800 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.పద్మశాలి సేవా సంఘంలో నిర్వహిస్తున్న ఆక్యుప్రెషర్ తెరఫీ చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. భవిష్యత్తులో నిరుపేదలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ ఖయ్యూం, కంటి వైద్యులు డాక్టర్ ప్రభాకర్,లయన్స్ క్లబ్ డిసీలు మ్యా కల రమేష్, బత్తిని భూమయ్య, అధ్యక్షులు కొమ్ముల ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మోసారపు శ్రీకాంత్, కోశాధికారి గంట్యాల ప్రవీణ్, లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్, కనపర్తి శ్రీనివాస్, ఎద్దండి దివాకర్,బొమ్మ కంటి నవీన్,




మండలోజు శ్రీనివాస్, పారిపెల్లి శ్రీనివాస్, ఆడెపు రాంప్రసాద్, కుర్మా సుదర్శన్, కొత్తపెల్లి రంజిత్, సామల్ల గోపాల్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# గద్దెల ప్రాంగణంలో క్లీనింగ్ చేస్తున్న సిబ్బంది

## పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న డీపీఓ స్వరూప

## ఈగల మందు పిచికారి చేస్తున్న జీపీ సిబ్బంది

మేడారంలో కొనసాగుతున్న పారిశుధ్య పనులు మేడారం, మార్చి 11 : ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం మహా జాతర గత నెల ఫిబ్రవరి 21 నుండి 24వ తేది వరకు జరిగిన సంగతి తెలిసిందే. మేడారం మహా జాతరకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి లక్షలాదిమంది భక్తులు తరలిరాగా జాతర సమయంలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు ఎదురవకుండా రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ , పంచాయతీ రాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ ( సీతక్క ) ఆదేశాల మేరకు పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ శ్రీమతి అనిత రమచంద్రన్ పర్యవేక్షలో మేడారం జాతర పరిసర ప్రాంతాలలో ముమ్మరంగా పారిశుధ్య పనులను చేపట్టారు. అదే విధంగా జాతర అనంతరం జాతర పరిసర ప్రాంతాలలో జిల్లా పంచాయతీ అధికారి ( డీపీఓ ) ( ఎఫ్ఏసీ ) నాగపురి స్వరూప పర్యవేక్షణలో పలువురు ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సుమారు రెండు వందల మంది కార్మికులతో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు. గద్దెల ప్రాంగణం, గద్దెల పరిసరాలు, శివరాంసాగర్చెరువు, ఆర్టీసీ బస్టాండ్, మేడారం, రెడ్డిగూడెం, కన్నెపల్లి, ఊరట్టం, నార్లాపురం, కొత్తూరు, పడిగాపురం, చింతల్ క్రాస్ తదితర గ్రామాల్లో చెత్తాచెదారం తొలగిస్తున్నారు. భక్తులు వదిలివేసిన వ్యర్థాలు, ప్లాస్టిక్కవర్లు, ఆహార



పదార్థాలను ట్రాక్టర్లలో ఎత్తి డంపింగ్యార్డులకు తరలిస్తున్నారు. జాతర పరిసర గ్రామాల్లో దుర్వాసన రాకుండా బ్లీచింగ్పౌడర్ను చల్లుతున్నారు. గద్దెల వద్ద అపరిశుభ్రంగా ఉన్న ప్రాంగణాన్ని నీటితో కడిగిస్తూ ఈగలు, దోమలు వృద్ధి చెందకుండా పలు రకాల మందులను పిచికారీ చేస్తున్నారు. గద్దెల ప్రాంగణంతో పాటు జాతర పరిసర ప్రాంతాలలో జరుగుతున్న పారిశుధ్య పనులను జిల్లా పంచాయతీ అధికారి ( డీపీఓ ) ( ఎఫ్ఏసీ ) నాగపురి స్వరూప పర్యవేక్షిస్తూ సిబ్బందికి తగిన సూచనలు ఇస్తూ పారిశుధ్య పనులను చేయిస్తున్నారు.



## మొట్టమొదటిసారిగా గాజువాకలో బడుగు బలహీన వర్గల ఆశాజ్యోతి శ్రీ వంగవీటి మోహన రంగా గారి విగ్రహ ఆవిష్కరణ గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి గారి చేతుల మీదుగా జరిగింది

విశాఖపట్నం వార్త మిర్రర్ ఈ కార్యక్రమంలో గాజువాక సీనియర్ లీడర్ తిప్పల దేవన్ రెడ్డి గారు, మండల అధ్యక్షులు బొడ్డ గోవింద్ గారు, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ పల్లా చిన్నతల్లి గారు, 69 వ వార్డు ఇంచార్జ్ ఉగాది సన్నీ గారు, రాష్ట్ర మహిళా నాయకురాలు రోజా రాణి గారు,యువశ్రీ గారు,తదితరులు పాల్గొన్నారు.



## మోత్కూర్ మున్సిపల్ చైర్ పర్సన్ కి ఘన సన్మానం

మోత్కూర్ వార్తా మిర్రర్ మార్చి 11మోత్కూర్ మండల కేంద్రంలో రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ గుజ్జం కవిత లక్ష్మీనరసింహారెడ్డి ని ఘనంగా సన్మానించడం జరిగింది అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఫండ్ నుండి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది ఇట్టి విషయమై వారు స్పందిస్తూ ఆలయ అభివృద్ధిలో తమ వంతు బాధ్యత నెరవేరుస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి వెంకట్ కారుపోతుల, ఉపాధ్యక్షులు బుర్ర యాదయ్య, అభివృద్ధి కమిటీ మెంబర్ కోమటి మచ్చగిరి, సభ్యులు మొరిగాల రాజయ్య, కోల శ్రీనివాస్, బుర్ర నరసయ్య, ఉయ్యాల అంజయ్య, కోమటి జనార్ధన్, కూరెల్ల శ్రీరాములు, కొప్పుల రవీందర్ రెడ్డి, మెంట నాగేష్, బిసు మచ్చగిరి, తదితరులు పాల్గొన్నారు



## తల్లిదండ్రులు పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యకు ప్రోత్సాహించాలి

మిర్యాలగూడ, మార్చి 11:-( వార్త మిర్రర్) తల్లిదండ్రులు పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను ప్రోత్సాహించాలని ఐసిడిఎస్ సూపెర్వైజర్ బి. రాధిక అన్నారు. పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా సోమవారం మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో సిడిపిఓ ఆర్.మమత ఆధ్వర్యంలో ఆలగడప 1 అంగన్వాడి సెంటర్లో పూర్వ ప్రాథమిక విద్య గురించి తల్లులకు వివరించి చెప్పారు. పోషణతో పాటు 3 నుండి 5 సంవత్సరాల పిల్లలకి శారీరక అభివృద్ధికి ప్రీ స్కూల్ విద్య ఆవశ్యకతను వివరించారు. సమావేశంలో టీచర్లు సైదాబీ, అరుణ, మనెమ్మా, ఆశావర్కర్లు రుక్మిణీ, టీ.అరుణ, పిల్లల తల్లులు పాల్గొన్నారు.




## జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## పారిశుద్ధ్య కార్మికులతో భోజనం చేసిన డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 11... అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జరిగిన వేడుకల్లో నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతు నగరం నిద్ర లేవకముంధే విధుల్లోకి చేరి వీధులను అందంగ తీర్చిదిద్దుతున్న శానిటేషన్ కార్మికులు, 15 మంది శానిటేషన్ కార్మికులకు సన్మానం చేశారు. శానిటేషన్ కార్మికుల తో సహా పంక్తి భోజనం చేసారు. అధే విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రభుత్వం మహిళాలకు పథకాల ద్వార చాల ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, జి హెచ్ ఎం సి కమిషనర్ రోనాల్డ్ రోజ్, అడిషనల్ కమీషనర్ నళిని పద్మావతి, గీతా మాధురి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు

### బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవం అగ్నిగుండాలు

### ఈనెల 12వ తేదీ నుండి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

దేవరకొండ మార్చి 11 వార్త మిర్రర్ :దేవరకొండ మండలం కమలాపురం గ్రామంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగ ంగా ఆలయ ధర్మకర్తలు తుమ్మలపల్లి రవికాంత్ రెడ్డి నీలిమ, తుమ్మలపల్లి రాజేందర్ రెడ్డి లక్ష్మి, తుమ్మలపల్లి గిరీష్ రెడ్డి శ్వేత, తుమ్మలపల్లి హరీష్ రెడ్డి వాణిశ్రీ, గ్రామస్తుల సహకారంతో కమలాపూర్ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో 8వ తేదీన మహాశివరాత్రి సందర్భంగా స్వామివారి కళ్యాణంతో బ్రహ్మోత్సవాలు మొదలయ్యాయి. స్వామి వాళ్ళ కళ్యాణ అనంతరం సోమవారం నాడు తెల్లవారుజామున అగ్నిగుండాలు రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. రథోత్సవం సందర్భంగా భక్తులు ఆయా ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు మార్చాల శ్రీనివాస్ శర్మ ఫణీంద్ర శర్మ ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 12 తేదీ నుండి 15వ తేదీ వరకు ఆలయంలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు జరుపబడతాయని వారు తెలియజేశారు. ఈ సత్యనారాయణ వ్రతంలో దంపతులు పాల్గొనేవారు ఆలయ కమిటీ సభ్యులను వారి వివరాలను ఆలయ కమిటీ సభ్యులకు అర్చకులకు తెలిపలని గా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మల్లెపల్లి జీవన్ రెడ్డి పిఎసిఏ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, నర్ర బాలు,నర్రా భానుచందర్, దుబ్బ చరణ్,బాలస్వామి, మాజీ సర్పంచ్ నార్య నాయక్ ముంత మల్లేష్ సత్యం,యాదగిరి, మధు పాల్గొన్నారు.



## స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించిన లింగారెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాల

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 11 చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లింగారెడ్డిగూడెం ఒకటో వార్డులోని ప్రాథమిక పాఠశాలలో స్వ పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. స్వపరిపాలన దినోత్సవంలో విద్యార్థిని విద్యార్థులు ఎంఈఓగా , ఉపాధ్యాయులుగా , మంత్రులు ఎమ్మెల్యే ల వేషధారణలో పాల్గొనడం జరిగింది. ప్రాథమిక పాఠశాలలో 4 వ తరగతి చదువుతున్న ఆరుట్ల తులసి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వేషధారణతో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు , విద్యార్థి, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు..



## ఉపాధి హామీ పథకం నిధులతో వేసిన సిసి రోడ్డును గ్రామ నర్సరీని పరిశీలించిన ఎంపీడీఓ ఎండీ నిరంజన్ వలీ

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ మార్చి 11 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం తిమ్మాపురం గ్రామంలో ఉపాధి హామీ నిధులతో వేసిన సిసి రోడ్డును పరిశీలించి (క్యురింగ్)సిసి రోడ్డుకు నీటిని సరిగ్గా సక్రమంగా చేయాలనీ అన్నారు. నీటిని సిసి పైన గడ్డిపరిచి ఉన్నందున నీటి ఎక్కువగా పట్టాలని తేమ ఏక్కవ సమయం ఉండటానికి అవకాశం ఉందని సక్రమంగా పట్టినచో సిసి రోడ్డు నాణ్యతగా ఉంటుంది అని అన్నారు. అనంతరం గ్రామ నర్సరీని పరిశీలించారు. తగు సలహాలు సూచనలు చేశారు. వీరితోపాటు పంచాయతీ కార్యదర్శి రమేష్, వనసేవకురాలు నర్సమ్మ, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



## ఉద్యోగం లేదని మానసిక ఒత్తిడితో దిండి ప్రాజెక్టులో దుకి ఆత్మహత్య



డిండి మార్చి 11 వార్త మిర్రర్ :డిండి డ్యాంలో ఒక గుర్తు తెలియని శవం నీటిలో తేలుతుండడంతో అక్కడ ఉన్న స్థానికులు డిండి పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు హుటాహుటిన దిండి డ్యాం వద్ద చేరుకొని ఆ శవాన్ని జాలర్ల సహాయంతో బయటకు తీశారు. ఆ శవాన్ని పరిశీలించి సోదా చేయగా అతని నెక్కర్లో అతని ఆధార్ కార్డు లభించింది. ఆధారాలను పూర్తిగా సేకరించి పోలీసు వారు తెలిపిన వివరాల ప్రకారం మునుగోడు చెందిన చెరుపల్లి గిరీష్ తండ్రి గోపాల్ అని పోలీసు వారు తెలిపారు. అనంతరం పోలీస్ వారు తదుపరి ఎంక్వయిరీ అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని వారు తెలిపారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం అతను కొద్ది కాలంగా ఉద్యోగం లేదని మానసిక ఒత్తిడితో చాలా బాధపడుతూ ఉండేవాడని, అతని సోదరుడు చేరుపల్లి కిరణ్ తెలియజేశారని పోలీసు వారు తెలిపారు. అదేవిధంగా తాను శ్రీశైలం వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వచ్చి తిరుగు ప్రయాణంలో ఇలా ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని సోదరుడు కిరణ్ తెలిపారు. మృతుడి సోదరుడు చేరుపల్లి కిరణ్ దరఖాస్తు మేరకు డిండి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు..



## వీరభద్ర స్వామి అనుగ్రహముతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

## దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ మార్చి 11 వార్త మిర్రర్ :వీరభద్ర స్వామి అనుగ్రహముతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం దేవరకొండ మండలం కమలాపురం గ్రామంలో భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ వీరభద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. .ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని వారు అన్నారు.దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు.ప్రజలు మంచి ఆరోగ్యంతో ఉండేలా చూడాలని తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు టి.వి.ఎన్.రెడ్డి,మాజీ సర్పంచ్ రేపాని ఇద్దయ్య,కాశిరెడ్డి రవీందర్ రెడ్డి,అనుపటి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు..